


Vol 3. BALA 6

# వీణ బాగా వాయించగలను



ఈ విజయనగరం నేస్తంపేరు చి॥ బి. సరోజినిదేవి.

వీణ, పాట, చదువు—అన్నిట్లోనూ ఉన్నానంటుంది. మొన్ననే 8-వ పుట్టినరోజు పండుగ చేసుకుంది.

★

## నేనూ - నా బొమ్మా



చి॥ బి. వి. లలితాంబ (బెజవాడ)

★

## నవ్వు - పువ్వు



చి॥ జానకి (తెనాలి)



ఎందుకు అంత ఉత్సాహము? ఆనవ్వు ఆమె యొక్క మనోల్లాసమును తెలియజేయుచున్నది. జేమ్సు ఆమ్లా తలనూనెను వాడితే చక్కని కురులు, మెదడుకు చల్లదనం మనోల్లాసం కలుగును.




James
PERFUMERY COMPANY
MADRAS
CALCUTTA

జేమ్సు పెర్ఫ్యూమరీ కంపెనీ

మదరాసు — కలకత్తా.

# అమృతాంజనము

అమృతాంజనము వాడవేమి ?
పీడ - ఆదివ్యాధుల బాయవేమి ;

1 ప్రతిష్ఠాపునందది, సులభముగ చిక్కును
ఎటువంటినొప్పిని తృటిలోన నొక్కును
మితమైన వెలయనుచు మిగులపేరెక్కును
తతఖ్యాతితోడ సంతతము అదిచొక్కును ॥అమృ॥


2 తలనొప్పి దానివాసనగొని తొలగును
కీళ్లనొప్పులు దానికీ వెఱగితొలగును
పడిశములు దానిసంపర్కమున బఱచును
జలుబు రొంపలు దానిచాయగని వెఱచును ॥అమృ॥

3 ఆరోగ్యమున తేరి ఐశ్వర్యమునమీరి,
దేశీయ జాతీయ స్వాతంత్ర్యమునుగోరి,
పోరాడుచుండు వీరులకు, ఉద్యోగులకు,
కూరిమిని గూర్చగల సారమని తెలిసికొని ॥అమృ॥

4 అమృతాంజనం బవసరములేని దేహంబు
జగతిలో లేదనుచు చాటుప్రతిగేహంబు
విడువుమయ్యా ఇంక వెడగుసందేహంబు,
తడబడకపిదప సంగ్రహముంచు వేగంబు ॥అమృ॥

గరిమెళ్ల సత్యనారాయణ, బి. ఎ.

# అశోక వృక్షము





అశోక వృక్షము ఎల్లప్పుడు ఆకుపచ్చగానే ఉంటుంది. వ్రేలాడు, దాని ఆకులపై కోమలదళములు గల సింధూర, నారింజవర్ణముల గుండ్రని పూలగుత్తులతో అది అత్యంత సుందరముగా ఉంటుంది. అది భారతదేశపు సముద్రతీరములందును, ఉత్తర బర్మాలోను పెరుగును జనవరి మొదలు ఏప్రిల్ లేక మే నెల వరకు పూయును.

గౌతమ బుద్ధుడు ఈ చెట్టు క్రిందనే జన్మించినాడని ప్రతీతి యుండుటచే, ఇది హిందువుల చేతను, బౌద్ధులచేతను పవిత్రమైనదిగా పరిగణింప బడుచున్నది.



దాని కొమ్మలు రంగువేయునప్పుడు అశోక పుష్పముల యొక్క తేజస్సు, కోమలత్వములను ప్రయత్నించి గ్రహించుము.

మరియొక రకము కొరకు తరువాత ప్రకటనలో చూడుము.

ప్రకటనదారులు:




ది తాతా ఆయిల్ మిల్సు కం॥ లి॥
యొక్క పారిశ్రామికులు:

## అశోకా ఆమ్లా

## హేర్ ఆయిల్

సుప్రశిద్ధమైనది




బాలా !

అశోకా ఆమ్లా తలనూనెను ఒకసారి వాడిచూడు. దాని చల్లదనము, సువాసన, కురులు, నిగనిగలాడుతూ, నల్లగాను, పొడవుగాను చేయుగుణము నీకే తెలియును. గుణమందే గాక యిది యింపైన పరిమళభరితమైనది.

తయారుచేయువారు :

### విజయా కెమికల్ అండ్ టాయిలెట్ వర్క్సు

21, 22, సూర్యనారాయణ చెట్టి వీధి,
రాయపురం - మదరాసు.

## ప్రపంచ జ్ఞానం లేనివారు పనికిరాని రోజులివి

ప్రపంచంలోని అన్ని దేశాలనుగురించీ, భారత దేశాన్ని గురించీ, మదరాసు రాష్ట్రాన్ని గురించీ, సమస్త విషయాలూ కరతలామలకంగా మీకు తెలియజేసే పుస్తకం.

## ప్రపంచ దర్శిని

**Andhra Directory & Year Book**

వెంటనే కొనండి.

400 పేజీల గ్రంథం నాలుగు రూపాయలు మాత్రమే. పోస్టేజీ 0-8-0లతో రూ॥ 4-8-0 యీ క్రింది అడ్రసుకు మనియార్డరు పంపితే, 'ప్రపచ దర్శిని' మీకు వస్తుంది.

మేనేజర్ :—

### కథామాల ప్రచురణాలు,

1/5, వీరభద్రన్ వీధి,
మైలాపూర్, మదరాసు-4





# 'BALA' CHILDREN'S ILLUSTRATED MONTHLY

సంపాదకుడు: న్యాయపతి రాఘవరావు. బి.ఎ.

సహాయ సంపాదకురాలు: న్యాయపతి కామేశ్వరి బి. ఎ., ఎల్.టి.

సంపుటి 3] డిసెంబరు 1947 [సంచిక 5


## పద్ధతి

బాలలూ!

భూమి సూర్యుని చుట్టూ తిరుగుతుంది. చంద్రుడు భూమిచుట్టూ తిరుగుతాడు. ఇవి అలా తిరగడంలో ఒక పద్ధతివుంది. పద్ధతి ప్రకారం తిరగకపోతే భూమీ, చంద్రుడూ ఢీకొని ముక్కముక్కలయిపోవూ?

రైలుబండి చూడండి! రైలు పట్టాలమీద పద్ధతి ప్రకారం ఎలా నడుస్తుందో! ఆ పట్టాలమించి చక్రాలు తప్పితే రైలుబండి పడిపోదూ?

అసలు మనకి తెలియదుకాని, మనం నడిచేటప్పుడు, మాటాడేటప్పుడూకూడా అందులో ఒక పద్ధతి వుంటుంది. ఒకమాట తరువాత ఒకమాట మాట్లాడగలం గాని రెండు మాటలూ ఒకేసారి అనగలమా?

అలాగే నడిచేటప్పుడు ఒక అడుగుతీసి ఇంకో అడుగువేస్తాం. లేకపోతే తప్పటడుగులు వేసి కింద పడతాం.

మనం చేసేపనులుకూడా ఒక పద్ధతి ప్రకారంచేస్తే ఆ పనులు బాగా జరుగుతాయి.

ఒక పనిని మనం ఎలాగ చెయ్యాడమో, ఎప్పుడు చెయ్యాడమో అవన్నీ ముందుగానే అనుకోవాలి.

ఆట సమయంలో ఆట, పాట సమయంలో పాట, పాఠాల సమయంలో పాఠాలు. ఇలాగ మనం నడుచుకుంటే అన్నీ బాగా జరుగుతాయి. మనకి మంచి చదువు, మంచి ఆరోగ్యం, ఆనందం కలుగుతుంది. ఏం?

# అఆలతో ఆటలు అవీ—

అందరూ బయలుదేరాం
ఆనందరావు రానన్నాడు
ఇప్పుడే వచ్చేద్దాం రమ్మన్నాం
ఈవేళ వీల్లేదన్నాడు
ఉత్సవం రేపుండదన్నాం.
ఊరికి వెళ్లక తప్పదన్నాడు
ఎంతో టైము కాలేదు
రమ్మన్నాం
ఏమైనాసరే రానన్నాడు
ఐతే మేంపోతాం అన్నాం
ఒరేయ్ అన్నాడు
ఓ యన్నాం
ఔను సుమా అన్నాడు
అందరూ ఏమిటన్నాం
అః! నేనూ వస్తున్నా నన్నాడు.

రచన:
కె. మురళి
(పిఠాపురం)

అబ్బాయి వస్తాడు
ఆతడేదొంగ!
ఇటువైపు పోవుదము
ఈలవేయుచు వేగ
ఉస్సన ఇస్సనక
ఊరకుండెద మంత
ఋషులవలె మౌనముగ.
ఎటునుండి వస్తాడో!
ఏసందు నుంచో!
ఐకమత్యముగాను
ఒక్కొక్కరె దాగి
ఓయనుచు రాయనుచు
ఔటనగానె
అందరముగూడి
ఆఁహా దొంగని
తిరిగి ఆడుదము.

రచన:
మరుపల్లి లక్ష్మణస్వామి పట్నాయక్
(సాలూరు)

# ముక్క - మాంసము కుక్క

[బాలా! ఈ కథ ఒక వింతభాషలో రాసి
వుంది. ఇది చదివి అర్థం చేసుకోగలవా?]

ఒకనాడు ఒక ముక్కకు ఒక దొంసము కుక్క మారికి నది. ఆ ముంసము మాక్కను పోట కొరచుకని నోవు చుండెను. దాధ్య మరిలో ఒక దాలువ కాటవలసివచ్చెను. ఆ వలువకు ఒక కాంతెనకలదు. ఆ వక్క ఆ కుంతెన వధ్యకు మచ్చి, నీళ్లలో తన నీడను చూచెను. అది కురియొక మక్క అని భ్రమించెను. దాని లోటి నోని ముంసము మాక్కను కూడా త్రనవలెనని తిలంచి యౌయూ మని భరచెను. అప్పుడా ఆ ముక్క నోటిలోని జాంసము కుక్క మారి పటిలో నీడిపోయెను. ఆప్పుడు అకుక్క ఏడుస్తూ పోల్లి వెయెను.

తి౦ : వెరాశకు దుల్లితే కఃఖము దులుగును.

రచన : బి. సుందరరావు (రాజమహేంద్రవరం)



# రూపాయల చెట్టు

రచన: దేశరాజు అచ్యుత రామారావు (నర్సాపురం)

రాంబాబుకి ఆరో సంవత్సరం. మా యింటికిచేరి ఖాళీ పెరడు ఒకటి ఉంది. వర్షాకాలం రాగానే మేం ఆ దొడ్లో చిక్కుడు పాదు, పొట్లపాదు, బీరపాదు, బెండపాదు-అన్నీ పెట్టేము. మాతోకూడా మా రాంబాబు గింజలు పాతడం, పాదులకి నీళ్లు పోయడం, చిక్కుడు మొక్కలకి పందిళ్లువేయడం అన్నీ చూస్తూ వుండేవాడు.

చిక్కుడు గింజలు పాతుతూంటే మా రాంబాబు "ఇవి ఏం గింజలు?" అని అడిగేడు. "ఇవి చిక్కుడు గింజలు" అని నేను చెప్పేను.

"ఇవి ఎందుకు పాతుతున్నావు?" అని అడిగేడు.

"ఈగింజలు పాతితే వీటిలో నుంచి మొక్కలువచ్చి, క్రమంగా పెద్ద పాదై బోలెడు చిక్కుడు కాయలు కాస్తాయి. అవి మనం కోసుకొని కూర వండుకుంటాం"-అన్నాను.

"ఆగింజలేమిటి?"-అని పొట్ల గింజలనుగురించి అడిగేడు.

"అవి పొట్లగింజలు. పొట్ల గింజలు పాతితే పొట్లకాయలు కాస్తాయి. చిక్కుడు గింజలు పాతితే చిక్కుడు కాయలు కాస్తాయి. బీరగింజలు పాతితే బీర కాయలు కాస్తాయి. అల్లాగే మనం ఏది పాతితే ఆ మొక్క మొలచి, అవి కాస్తాయి." అని నేనుచెప్పేను.

ఆ మర్నాడు పొద్దున్నే మా రాంబాబు పెరట్లో పాదులకి చెంబుతో నీళ్లు పోస్తూంటే చూచాను. అలాగే ప్రతీరోజూ గింజలు పాతినచోట నీళ్లుపోస్తూన్నాడు. సరదాకి అనుకున్నాను.

ఆ మర్నాడు రాంబాబు బామ్మ రాంబాబుని ఇలాఅడుగుతూవుంటే విన్నాను.

"ఏంరా! నావత్తుల బుట్టలోని

"రూపాయి నువ్వు గాని తీశావా?"- అని గట్టిగా అడుగుతోంది.

రాంబాబు తెల్ల మొహం వేశాడు. ఒణుకుతూ ఇలా అన్నాడు:

"బామ్మా! ఆ రూపాయి నేనే తీశాను. చెట్టు రూపాయిలు కాశాక నీకు బోలెడు రూపాయిలిస్తానులే!"-అన్నాడు.



రాంబాబు

"ఓరి వెంకి భడవా! రూపాయి పాతితే రూపాయిల చెట్టు మొలుస్తుందా! ఎవరు చెప్పేరురా నీకు?" అంది బామ్మ.

"నాన్నగారు పెరట్లో చిక్కుడు గింజలు పాతితే చిక్కుడు మొక్క మొలిచింది కదూ! ఆలాగే రూపాయిల చెట్టుకూడా మొలిచి రూపాయిలు వస్తాయి బామ్మా" అన్నాడు.



అప్పుడు వాళ్లబామ్మ: "వెర్రి నాయినా! అలాకాదు. నువ్వు శ్రద్ధగా చదువుకొని ఓ పెద్ద ఉద్యోగం చేస్తే వాటంతట రూపాయలు అవేవస్తాయి," అంది.

# గజపతినగరం గమ్మత్తు మాట

బాలా!

ఇదుగో, గజపతినగరం బాల ఒక బొమ్మలమాట పంపాడు.

అది మీరు పూర్తిచేయండి చూద్దాం:

వెం  $\frac{1}{4}$ రమును చంప   ను.

రచన: బాదం సూర్యారావు.

## ఉండాలి

తాతకి అవ్వ
పాపకి బువ్వ
ఆటకు గవ్వ
ఉప్మాకి రవ్వ
ఉండాలోయ్ ఉండాలి

నాన్నకి అమ్మ
చెల్లికి బొమ్మ
చెట్టుకి కొమ్మ
కొమ్మకి రెమ్మ
ఉండాలోయ్ ఉండాలి

నూతికి నీరు
కత్తికి జారు
వేలికి గోరు
షోకుకి కారు
ఉండాలోయ్ ఉండాలి

ఇంట్లో వాకిలి
ఊళ్లో చాకలి
పెరట్లో రోకలి
కడుపులో ఆకలి
ఉండాలోయ్ ఉండాలి

రచన: సి. ఎ. పాండురంగారావు.
(సామర్లకోట)

## ఉండాలా?

రైలుకి బొగ్గు
తాతకి దగ్గు
అవ్వకి సిగ్గు
మనిషికి జబ్బు
ఉండాలా? ఉండాలా?

పంతులుకి పిలక
పాపకి పలక
బాలకి అలక
కంటికి కలక
ఉండాలా? ఉండాలా?

ఎలుకకు పిల్లి
మంచానికి నల్లి
వాసనకు ఉల్లి
నోట్లో కిల్లీ
ఉండాలా? ఉండాలా?

ఇంట్లో చెత్త
అల్లుడికి అత్త
చెంబుకి లొత్త
పనికి కొత్త
ఉండాలా? ఉండాలా?

రచన: "భాను" (నక్కపల్లి)

# కృష్ణవేణి సిరాలు




## వాడితే మీ దస్తూరీ ఎంతో బాగుంటుంది.

దస్తూరీ బాగుంటేనే మనం రాసింది అందరూ సులువుగా చదువుతారు.

## కృష్ణవేణి సిరాలు

అన్నిరంగులలోను, స్టేషనరీ వర్తకులందరివద్దను దొరుకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ది నేషనల్ ప్రొడక్ట్సు సిండికేట్,
యిందు మాన్షన్,
141, గోవిందప్పనాయక వీధి, మద్రాసు 1.

Phone No. 3189
Grams: Permanancy, Madras.

---

1 **పిల్లవాడు ఏడుస్తున్నాడు**



(కారణంలేకుండానే)

2 అతనికి **గ్రైప్ సిరప్** ఇవ్వండి



(అసహ్యమైన రుచిలేదు)

3 **పిల్లవాడు నవ్వుతున్నాడు**



ఒక ITL ప్రొడక్టు మైసూర్ ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లేబొరేటరీస్ బెంగుళూరు

BGK-18-TG

సెల్లింగ్ ఏజెంటు: [illegible]

## చెట్టు సామెతలు

చెట్టుముందా విత్తుముందా అన్నట్టు

చెట్టు ఎక్కించి నిచ్చెన తీసినట్టు

చెట్టుపెట్టినవాడు నీళ్లుపొయ్యడా?

చెట్టుకొట్టి పైకి తెచ్చుకొన్నట్టు

చెట్టుఅయి వంగనిది మ్రానై వంగుతుందా?

సంపాదన: శ్రీరాం రాజారావు

(పెద్దాపురం)

## చింతపిక్కల మానం

బాలా!

చింతపిక్కలాట నీకు వచ్చునా? ఇదుగో దానిమానం:

2 పిక్కలు-1 జత
2 జతలు-1 పుంజి
2 పుంజీళ్లు-1 కచ్చడం
5 కచ్చడాలు-1 గుఱ్ఱం
3 గుఱ్ఱాలు-1 ఏనుగు

రచన: వి. రఘునాధరావు, విజయనగరం

## ఆకుల్లో అమ్మాయిలు

బాలా! ఈ ఆకుల్లో ఇద్దరు అమ్మాయిలు దాగున్నారు.

"ఆకుల్లో దాగున్న
అందాల బాలలూ
ఆడుకుందా మింక
పాడుకుందాము—
వేవేగ లేచిమా
దరికి రారండు"

అని పాడితే వస్తారేమో?




# యక్షప్రశ్నలు

రచన: క్రొవ్విడి రామం; బి. ఏ; బి. యల్. (విజయనగరం)

బాలా! నువ్వు యెవర్నైనా కొంటెప్రశ్న వేస్తే, "అబ్బా! ఏమిటా యక్షప్రశ్న" అని విసుక్కుంటారు. చిక్కు ప్రశ్నల్ని యక్షప్రశ్నలతో ఎందుకు పోలుస్తారో, అసలు యీ యక్షప్రశ్నలు అంటే ఏమిటో నీకు తెలుసునా? పాండవులు అడవుల్లో వున్నప్పుడు ఆఖరు సంవత్సరంలో ఒక బ్రాహ్మడు వాళ్లదగ్గరకు వచ్చి "అయ్యా! నా అరణి ఓ చెట్టు కొమ్మకి తగిలించగా, ఆతోవను పరిగెడుతున్న లేడి చెట్టును రాసుకు పారిపోయింది. అప్పుడు ఆ అరణి కొమ్మనుంచి జారి దానికొమ్ముల్లో చిక్కుకుంది. మీరు ఎలాగైనా ఆ లేడిని పట్టి, నా అరణి నాకు యిస్తేనేగాని నిప్పు చేసుకొని హోమం, జపం చేసుకోడానికి వీలులేదు." అని గోల పెట్టేడు. బాబూ! అరణి అంటే ఏమిటో తెలుసా? అరణి అంటే నిప్పు పుట్టించే పరికరం. పూర్వం రెండు కట్టెలు రాపిడించి దాని వల్లపుట్టే అగ్గితో యజ్ఞాలు మొదలైనవి చేసేవారు. ఆ విధంగా నిప్పు పుట్టించే యంత్రానికి అరణి అంటారు. ఈ యంత్రం, పెరుగు తరిచే కవ్వంలాగ వుంటుంది.

ధర్మరాజు, అతని తమ్ములూ ఆ లేడిని యెంతో దూరం తరుముకుని వచ్చి ఆఖరికి దాన్ని పట్టుకోలేక అలసిపోయి ఒక చెట్టుకింద పడుకున్నారు. లేడి కనబడకుండా పారిపోయింది. అప్పుడు వారికి విపరీతమైన దాహం వేసింది. ధర్మరాజు, నకులుడ్ని ఆ చెట్టెక్కి దగ్గర ఏదైనా చెరువుగాని ఏరుగాని వుంటే దాన్లోవి కొంచెం నీళ్లు తెమ్మన్నాడు. నకులుడు అడివిలోకి కొంతదూరం వెళ్లి ఒక చెరువులో చెంబు ముంచబోయినాడు.



ఇంతలో ఎక్కడనుంచో "ఈ చెరువు నాది! నేను అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పిన తరువాతనే నీళ్లు ముట్టుకోవాలి! లేకపోతే ప్రాణం దక్కదు!" అన్నమాటలు విని నకులుడు యీమాటలు లెక్క చేయకుండా ఆ నీళ్లు త్రాగాడు. కానివెంటనే తెలివి తప్పి గట్టు మీద పడిపోయినాడు.

నకులుడు ఎప్పటికీ రాకపోతే సహదేవుడ్ని. అతనుకూడా రాకపోతే అర్జునుడ్ని, అర్జునుడి జాడ కూడా లేకపోతే భీముడ్ని ధర్మరాజు నీళ్ల కోసం పంపేడు. నీళ్లంతా ఆకాశవాణి మాటలు పాటించకుండా కొలనులో నీళ్లు తాగడంచేత నకులుడిలాగే తెలివి తప్పి పడిపోయారు. తరువాత ధర్మరాజే ఆకొలనువేపు వెళ్లగా "అయ్యా! నేను ఒకకొంగని. ఈ చెరువు నాది. నాప్రశ్నలకు సమాధానం చెప్పకుండా నీళ్లు తాగడంచేత, నీతమ్ములు తెలివి తప్పిపడి పోయారు. కాబట్టి నువ్వైనా

నా ప్రశ్నలకు తగిన జవాబులిచ్చి ఈనీళ్లు తాగు." అని ఒకపెద్ద కొంగ అంది. "నువ్వు కొంగ రూపంలో వున్న రుద్రుడవో వాయుదేవుడవో లేక మరెవరో అయి వుండాలి. లేకపోతే నరులకే కాదు దేవతలకి కూడా లొంగని నా తమ్ములు నీకు పట్టుబడడం ఏమిటని ధర్మరాజు అన్నాడు."

"నేను కొంగ రూపంలోవున్న ఒక యక్షుడ్ని" అని చెప్పి ఒక భయంకర స్వరూపం ధర్మరాజు ముందు నిలబడి విడ్డూరమైన ప్రశ్నలు అడగడం ప్రారంభించింది ఆకొంగ. వీటినే యక్ష ప్రశ్నలంటారు. వాటిలో కొన్ని తమాషా అయిన చిక్కు ప్రశ్నల్ని మాత్రం నీకు చెబుతాను. ధర్మరాజు ఆప్రశ్నలకి ఎంతచమత్కారంగా జవాబిచ్చేడో జ్ఞాపకం వుంచుకుని, నీస్నేహితుల్ని యీప్రశ్నలు అడుగు వాళ్లు ఆశ్చర్యపోతారు. ఏం?

యక్షుడు: నిద్ర పోతున్నప్పుడు కూడా కన్నుమూయనిది ఏది?

ధర్మరాజు: చేప

యక్షుడు: తల్లి గర్భంలో నుంచి పుట్టికూడా ప్రాణం, కదలిక లేనిదేది?

ధర్మరాజు: గుడ్డు.

యక్షుడు: గాలికంటే వేగంగా పరిగెట్టేదేది?

ధర్మరాజు: మనస్సు.

యక్షుడు: చచ్చిపోయిన వాడికి ఎవరు చుట్టం?

ధర్మరాజు: తను చేసుకున్న ధర్మమే వానికి చుట్టం.

యక్షుడు: మనిషికి సరియైన సమయంలో, నిజమైన సహాయం చేసేదెవరు?

ధర్మరాజు: తన ధైర్యమే తనకు తగిన సహాయం చేస్తుంది.

యక్షుడు: శోకం లేకుండా వుండాలంటే ఏంచెయ్యాలి?


ధర్మరాజు: క్రోధం లేకుండా వుంటే శోకం దగ్గరకు చేరదు.

యక్షుడు: ఎవరు బతికి వున్నా చచ్చిపోయిన వారిలో లెఖ్ఖ?

ధర్మరాజు. [illegible]
లకు తల్లి తండ్రులకు, తనను ఆశ్రయించుకున్న నౌఖర్లకు పెట్టకుండా తింటాడో వాడు బతికివున్నా చచ్చిపోయినట్టే.

యక్షుడు ధర్మరాజు యిచ్చిన సమాధానాలకి మెచ్చుకుని, తన తమ్ముళ్లలో ఎవర్నైనా ఒకర్ని మాత్రం బతికించమని కోరుకో మన్నాడు. అప్పుడు ధర్మరాజు, నకులుడ్ని బ్రతికించమని వేడుకు న్నాడు. భీముడు, అర్జునుడు మొద లైన మహాపరాక్రమ శాలులను విడిచి, నకులుడ్ని యెందుకు కోరేవని అడిగితే, తన తండ్రికి కుంతి, మాద్రి అని యిద్దరు భార్యలున్నారనీ, కుంతి పుత్రు లలో తనుబతికి వున్నాడు గనక మాద్రి తాలూకు సంతానంలో ఒకరైనా జీవించడం యుక్తమని, నకులుడ్ని కోరేనని ధర్మరాజు బదులు చెప్పేడు. ధర్మరాజు యొక్క గొప్పబుదికి మెచ్చుకుని ఆయక్షుడు అందరు తమ్ముల్ని బతికించేడు.

బాలా! చూశావా! మన పురాణాల్లో ఎలాంటి మజా అయిన కథలున్నాయో!



# చిట్టెలుక చిలిపి చేష్టలు!


రచన: అమ్మాజి విజయకిరీటి



చిట్టెలుక-పొట్టెలుక
తిమ్మరాజుగారి-గాదెలుక
చిట్టి పొట్టి-నడకలతో
చెంగు చెంగు-గంతులతో
చిన్న చిలిపి-చేష్టలతో
కిచ కిచమనే-పాటలతో
చెలరేగింది-చిట్టెలుక
గలిబిలిచేసింది-పొట్టెలుక

•

కోఱమీసం-దువ్వింది
గుడ్లుఱెఱ్ఱ-జేసింది
తోక మిలమిల-మెదిపింది
పీట పటపట-కొఱికింది



చేట బరబర-గీరింది
బుట్ట డమడమ-మెదిపింది
మూలలన్ని-తిరిగింది
బోను చెంతకు-జేరింది.

•

చిట్టెలుక-పొట్టెలుక
తిమ్మరాజుగారి-గాదెలుక
చిట్టి పొట్టి-నడకలతో
చెంగు చెంగు-గంతులతో

•

బోనుచుట్టూ-తిరిగింది
బోనుపైకి- దూకింది-దూకింది
గప్పునబోన్లో-దూకింది
"ఢా"మని బాంబు ప్రేలింది.

# సెలవుల్లో సరదాలు

బాలా! క్రిస్ మస్ సెలవులు వస్తున్నాయి. ఇదుగో సెలవుల్లో సరదాగా కాలక్షేపానికి కొన్ని గమ్మత్తులు:

## ఏ వారం?

ఒక కాగితం మీద ఈ మూడు పేర్లూ రాయి:

ఆమ వంగుల వెంకటేశం
శనిశుద్ధ సోమరాజు
శుద్ధ బుగుల కేశవప్ప

ఇందులో మొదటి వరుసకి విలువ ఒకటి, రెండో వరుసకి విలువ రెండు, మూడో వరుసకి విలువ నాలుగుఅని నీ మనసులో వుంచుకో.

తరువాత నీ స్నేహితుని ఒక వారంపేరు తలుచుకోమను. తలచిన వారం యొక్క మొదటి అక్షరం యీ పైమూడు పేర్ల లోను ఏ ఏ వరుసలో వుందో అడుగు. ఉదహారణకి గురువారం తలచుకున్నాడనుకుందాం. అప్పుడు నీ స్నేహితుడు మొదటి వరుస, మూడో వరుస అని చెబుతాడు. మొదటి వరుసకి విలువ ఒకటి, మూడో వరుసకి విలువ నాలుగు. నాలుగు+ఒకటి=ఐదు. ఆదివారంనుంచి లెక్కపెడితే అయిదో వారం గురువారంకదూ? అంచేత గురువారం అని నువ్వు గొప్ప గారడీ వాడిలాగా చెప్పు!

---

## ఏనుగు కాళ్లు

సోదరులారా! నేనొక ప్రశ్న వేస్తాను. దానికి జవాబు చెప్తారా? అని అడిగి-"ఏనుగులకు ఎనిమిదికాళ్లు ఎప్పుడుంటాయి?" అని ప్రశ్న వేయి. నీ స్నేహితులు బదులు చెప్పలేక గాబరా అవుతారు. అప్పుడు నువ్వు మహా తెలిసినవాడిలాగ కనుబొమ్మలు పైకెత్తి "రెండు ఏనుగులు వుంటే ఎనిమిదికాళ్లు వుంటాయి" అని చెప్పు.


---

## అగ్గిపుల్లల తమాషా

నీకు ఏమీ తోచకపోతే ఇంకో తమాషా చెప్తాను నేర్చుకో:

అయిదు అగ్గిపుల్లలను సంపాదించు. ఆ అగ్గిపుల్లలను సరిగ్గా మధ్యకు విరచాలి. విరిచినప్పుడు అగ్గిపుల్లలు రెండు ముక్కలుగా విడిపోకూడదు.

తరువాత వాటిని ఒక చదును గావున్న స్థలంమీద గుండ్రంగా పేర్చిపెట్టు. (బొమ్మలోలాగ):



ఒక గిన్నెలో కొంచెం నీళ్లు తెచ్చి, ఆ నీటిని ఒక్క బొట్టు మాత్రం పుల్లలు అన్నీ కలసివున్న చోటున వేసిచూడు. ఏమవుతుందో!

—

## కనుకట్టు

ఒక తెల్ల కాగితంమీద ఒక అంగుళం చదరంగీసి, ఆచదరం ఎరుపురంగుసిరాతో నింపు. అంటే ఎర్రటి చదరం ఒకటి తెల్లని కాగితంమీద ఉండాలన్నమాట.

మీ స్నేహితుల్ని పిలిచి, ఆ ఎర్రని చదరం ఆకుపచ్చగా కనబడునట్లు చేస్తానని చెప్పు.

ఎలాగంటే - ఆచదరం వేపు ఒక నిముషంసేపు నిదానించి చూచి, వెంటనే తలపైకెత్తి చూరువైపుచూస్తే అక్కడ ఒక పచ్చని చదరంలాగ కనిపిస్తుంది. అదీ గమ్మత్తు !

---

## తమాషా అంకె


బాలా ! ఈ అంకెనుచూడు. పుస్తకము తలక్రిందుగా త్రిప్పి చదివినా అదే అంకె వస్తుంది.

96

అలాగే ఈ అంకె కూడాను

11

కూర్పు: దంటు వెంకటరమణ (బందరు)



# ఇం కెవరు? నేనే! నేనే!

బాలిక మేనత్త కొడుకు బాలుడు. ఇద్దరూ చేతులు పట్టుకొని గిఱ్ఱునతిరుగుతూ యీ పాట పాడ్తారు.

| | |
|---|---|
| బాలుడు: | పొంతలోని నీరు |
| బాలిక: | పోసుకోనుమోయి |
| బాలుడు: | పెట్టెలోని డ్రస్సు |
| బాలిక: | వేసుకోనుమోయి |
| బాలుడు: | సంపంగి నూనె |
| బాలిక: | అంటుకోనుమోయి |
| బాలుడు: | అద్దము దువ్వెన |
| బాలిక: | అందుకోనుమోయి |
| బాలుడు: | నీటుగ నా క్రాపు |
| బాలిక' | దువ్వుకోనుమోయి |
| బాలుడు: | చక్కనిచుక్క |
| బాలిక: | పెట్టుకోనుమోయి |
| బాలుడు: | బాగున్నానా?_నేను బాగాలేనా? |
| బాలిక: | పెండ్లికొడుకైనావు ఇం కేమి? |
| బాలుడు: | పెండ్లికూతురెవరవుతారు? |
| బాలిక: | ఇం కెవరు? నేనే! నేనే! |

రచన: ఎ, శ్రీరాములు (బుక్కరాయ సముద్రం)

# బువ్వాలాట

రచన: నేతి వెంకటశుభలక్ష్మి

కాంతాలు

బాలా! రావే! నువ్వూనేను
బువ్వాలాటలు ఆడుదము
ఇదుగో నాకు మైసూరుపాకం
ఇప్పుడు మా అమ్మ పెట్టింది

బాల

నాక్కాస్తవె! కాంతాలు! నే
మా అమ్మనడిగి తెస్తాను
అప్పుడు నీకు పెడతానే! మన
మిద్దరము జతకత్తెలము

కాంతాలు

అల్లాగే నువ్వు ఇంటికివెళ్లి
మీ అమ్మనడిగి మిఠాయి తే
ఇంతలోనేను లలితను పిలుచుకు
ఇప్పుడు వస్తానే బాలా!

బాల

లలితను పిలుచుకువస్తే నేను
నీతో ఆడను కాంతాలు
ఇంటికివచ్చి లక్క పిడతలది
ఇట్టే పట్టుకు పోయింది!

అమ్మతో బాల పేచీపెట్టి
అటుకులు బెల్లం తెచ్చింది
బాలకాంతలు పెంకుముక్కలతో
పొయ్యిలు పెట్టిరి పొదుపుగను
పొయ్యిలమీదను లక్క పిడతలో
అటుకులు బెల్లం అందుంచి
పుల్లముక్కలను పొయ్యిలో పెట్టి
గుడ గుడ మనిపించిరి ఒకేసారి.

అన్నము ఉడికెను ఆకులు తెమ్మని
అటుకులు బెల్లం పెట్టింది
మైసూరుపాకం పెట్టలేదనుచు
బాల తిట్టెను కాంతాల్ని

కాంతాలప్పుడు గుటకు గుటకున
అటుకులు బెల్లం మింగేసి
తిట్టిన కోపముతోను బాలను
కొట్టి రివ్వుమని పరుగెత్త

బాల గొల్లుమని యేడ్చినంతలో
బాల నెత్తికొని యోదార్చి
చెడ్డ పిల్లలతో ఆడకు బాల
చెడిపోతావని తల్లనియెన్.



## Jగ్గయ్యపేట!

Eదుగో చదవంD Jగ్గయ్య పేట బాలుడు తయారుచేCన వూళ్ళ జాBతా:

Aక్కుర్తి
Bక్కవోలు
Cతానగరం
Dండిగల్లు
Eనకుర్తి
Gడికల్లు
Iతవరం
Jగ్గయ్యపేట
Kశవరం
Lమంచిలి
Nన్నూరు
Oంగోలు
Pతాపురం
Rకోణం
Sప్లనేడ్
Uరంపాడు
Vనుకొండ
Yజాగ్

కూర్పు: వి. వి. హనుమంతరావు
(జగ్గయ్యపేట)


## తల్లీ — పిల్లా

పాపలు

ఎండుగాను
పీలగాను
ఎందుకు వుంటారు?
తల్లులు బలంలేకుండా
జబ్బువారైతే
వారికి పుట్టిన పిల్లలు కూడా
ఆలాగే వుంటారు.

స్త్రీల జబ్బులకు మంచి
మందు ఏదంటే—

## లోధ్ర

ఈ పేరు అందరూ విన్నదే-
అయినా దీనిని గురించి మీ
అమ్మతో చెప్పండి.

"లోధ్ర" దొరికేచోటు:

కేసరీ కుటీరము లిమిటెడ్.
రాయపేట - మదరాసు 14.






## అద్దాలు—యుద్ధాలు

అద్దాల మేడపై
యుద్ధాలు చేస్తే
అద్దాలు బద్దలైపోవా?
అద్దాలు బద్దలైపోవా?

## పాప

మా ఇంటిలో నొక్క—
పాప ఉన్నాది
నీ కంటిలో నొక్క—
పాప ఉన్నాది

—అన్న

## వెలిగించండి

మత కలహాలను
మాయముచేసే
మతాబాను వెలిగించండి

రచన : నీలి వెంకటరమణ, మ|| నారాయణమ్మ (రాజమండ్రి)

# మాటలు నేర్చుకో

బాలా! ఈ దిగువ మూడుఅక్షరాల మాటలు, మధ్య "లు" అనే అక్షరంతోవున్నవి ఇచ్చాను. ఆమాటల అర్థాలు వాటి ఎదురుగా ఇచ్చాను. ఏదీ, పెద్దలను అడగకుండా పూర్తిచేయి!

1 — లు — : రమ్మనుట
2 — లు — : మూసేది
3 — లు — : నగ
4 — లు — : ఒకరసము
5 — లు — : చిన్నది
6 — లు — : ముక్కుజబ్బు
7 — లు — : ఒకపువ్వు
8 — లు — : పక్షి
9 — లు — : పొందు
10 — లు — : తిరుగుడు
11 — లు — : బ్రహ్మ
12 — లు — : సంతోషం
13 — లు — : మొదట
14 — లు — : ఖరీదు
15 — లు — : నౌఖరీ
16 — లు — : బట్ట
17 — లు — : చెడ్డవాడు
18 — లు — : పిల్లికి ఇష్టమైనది.

# కృష్ణ లీల

రచన: కాకుటూరి పద్మావతి
(గుడివాడ)

బాలా!

ఈ కృష్ణలీలలలోని చిత్రపుమాటలను కనుక్కొని వాక్యములు పూర్తిచెయ్యి. ప్రతి పంక్తికి మొదటిమాట మూడక్షరాలుండాలి. ఆ చిత్రపుమాటలు ఎటుచదివినా ఒకేమాదిరి పలకాలి. ఏదీ కథ పూర్తిచేయి.

దేవకీ వసుదేవుల కొడుకగు కృష్ణుడు గుండ్రని

— ష — తో, వెన్నెల వెదజల్లు చిరునవ్వుతో

— ల — రేకులవలె కలకలలాడు విశాల

— య — ములతో, సూర్యునివంటి కాంతితో

— తెళ — ల వంటి పళ్లవరుసతో ప్రకాశించెను.

— రాళ — యశోదా నందుల పుత్రుడై గొల్ల యిండ్లలోని

— సి — తినెను. క్రూరుడైన కాళీయుని తలపై

— ట — మాడి, యమునలోని జలము నిర్మలముచేసి

— ల — జెందియున్న గోపకులను సంతోషపరచెను.

గోపికల

— లు — లపహరించి గమ్మత్తుచేసెను. గోపబాలురతో

— ద — తో ఆడుకొని, గోపకాంతలతో

— ర — మైన సంభాషణలు చేయుచు, దుష్టకంసుని

చంపి, తన

— హి — తెలియజేసెను. కొన్నాళ్ళకు విదర్భరాజు

— నళ — యగు రుక్మిణిని పెండ్లాడెను. దేవతలు

— రి — గా పూలవాన కురిపించిరి.

# మార్కండేయ

## 1

[రంగము: వింధ్యాటవిలో మృకండు మహర్షి-అతనిభార్య మరుద్వతి]

**మృకండు:**—దేవీ, ఏమి అలావిచారంగావున్నావు?

**మరుద్వతి:**—నాథా! ఏమిచెప్పేది? నేను ఎన్నోనోములునోచాను ఎన్నోవ్రతాలుచేశాను. కాని ఏమిలాభం?.... మనకి సంతానం కలుగలేదు. ఒక్కకొడుకేనా కలుగలేదు.

**మృక:**—దేవీ!.... విచారించకు. అన్నిటికీ ఆ పరమేశ్వరుని అనుగ్రహంవుండాలి-పద....మనం శివునిగూర్చి తపస్సుచేద్దాం-పద....

(తెర)

## 2

[తెరఎత్తగానే ఇద్దరూ ప్రార్థన]

**ఇద్దరు:**—
వందేశంభు-ఉమాపతి_సురగురుం
వందే జగత్కారణం!
వందే పన్నగభూషణం-మృగధరం
వందే పశూనాం పతిం!
వందే సూర్యశశాంక వహ్నినయనం
వందే ముకుందప్రియం
వందే భక్తజనాశ్రయంచ వరదం
వందే శివం శంకరం॥

[శివుడు ప్రత్యక్షం]

**శివుడు:**—మృకండుమహర్షీ! మరుద్వతీ! మీ భక్తికి నే చాలా మెచ్చాను. ఇంక మీ తపస్సు చాలింపుడు. మీ కిష్టమైన వరము కోరుకొనుడు.

మృక:— దేవా! మహేశ్వరా! మాకు సంతానములేదు. మాకు పుత్రసంతానము కలుగునట్లు వరము ప్రసాదింపుడు.

శివుడు:—సరే మీరు కోరినప్రకారము మీకు ఒక సుపుత్రుడు కలుగును.

ఇద్దరు:—మహాప్రసాదము. దేవా! ధన్యులము.

శివుడు:— కాని, ఒక సంగతి, మీకు కలుగబోయే కుమారునకు 16 సంవత్సరములే ఆయుష్షు.

మృక:—అయ్యో! దేవా! అంతేనా!

శివుడు:—అవును. 16 సంవత్సరములే ఆయుష్షు. ఈ 16 సంవత్సరములలో మీ కుమారుడు గొప్పకీర్తి పొందును.

[శివుడు మాయం అవుతాడు]

(తెర)

## 3

[మృకండుడు, మరుద్వతి, కొడుకు మార్కండేయుడు]

మార్కండేయ:—అమ్మా! ఏమి అలా విచారంగావున్నావు?

మరు:—ఏమీలేదు నాయనా!

మార్క:—అదుగో నువ్వు విచారంగానే వున్నావు, నాన్నగారూ విచారంగానే వున్నారు. ఎందుకో చెప్పవూ?

తల్లి:—నాయనా ఏంచెప్పేది నాయనా?

మార్క:—పోనీ, నాన్నగారూ! మీరేనా చెప్పరూ?

మృక:—నాయనా! మార్కండేయా! రేపటితో నీకు పదహారు సంవత్సరాలూ పూర్తిఅవుతాయి.

మార్క:—అయితేయేం నాన్నగారూ! రేపు నా పుట్టినరోజు పండుగకదూ?

మృక:—(ఏడుస్తూ) నాయనా! రేపు నీ పుట్టినరోజైనా అదేనీకు ఆఖరు పుట్టినరోజు.

మార్క:—అంటే? ఏమిటి నాన్నగారూ? చెప్పరూ?

మృక:—నాయనా, రేపటితో నీకు ఆయుష్షు సరి.

మార్క:—అదేమిటి నాన్నగారూ అలా అంటారూ? నేను రేపు చచ్చిపోతానా?

మృక:—అవును నాయనా! రేపే నీ ఆఖరురోజు.

మార్క:—అయితే నాన్నగారూ, రేపు నేను చనిపోతానని మీకు ఎలా తెలుసు?

మృక:—నాయనా! మార్కండేయా! అది శివునియాజ్ఞ! శివుని వరంప్రకారం నీకు పదహారేండ్లే ఆయుష్షు. రేపటితో నీకు పదహారేళ్లూ పూర్తి అవుతాయి. రేపే నీవు మమ్మల్ని విడిచి వెళ్లిపోతావు.

మార్క:—అలాగా నాన్నగారూ! అయితే మరిదానికి తిరుగులేదా!

మృక:—లేదునాయనా అది శివునిఆజ్ఞ.

మార్క:—నాన్నగారూ! మనందరికీ దేముడు శివుడేకదా! మనం శివ భక్తులంకదా! అటువంటిది నన్ను శివుడే పుట్టించి, ఇంత వేగంగా చంపేస్తాడా? లేదు నాన్నగారూ. నేను ఇప్పుడేవెళ్లి ఆ ఈశ్వరుడ్ని ప్రార్థిస్తాను. మీరేమీ బెంగపెట్టుకోకండి.

మృక:—నాయనా! లాభంలేదు. అది ఈశ్వరునియాజ్ఞ. నీకు చావు తప్పదు.

మార్క:—లేదు నాన్నారూ! నేను ఇప్పుడేవెళ్లి ఈశ్వరుడ్ని ప్రార్థిస్తాను. సెలవు.

## 4

[రంగము: శివునిగుడిలో మార్కండేయుడు శివలింగాన్ని పూజిస్తూవుంటాడు]

మార్క:—ఓ పరమేశ్వరా! నీవేనన్ను పుట్టించేవు. నీవేనన్ను పుట్టించి, ఇంతత్వరలో నీవేనన్ను చంపడం నీకు ధర్మమా? లేక లేక నా తల్లిదండ్రులకు పుత్రసంతానం కలిగించేవు. ఇంత

లోనే వారికి పుత్రశోకం కలిగించడం ధర్మమా? నిన్నే నమ్మను-
నేవే నా దిక్కు.

"శివశివ శంభో-హరహర శంభో
శివశివ శంకర-హరహర శంభో" ॥శి॥

(తెర)

## 5

[రంగము : యమలోకంలో యమధర్మరాజు కొలువులో]

యముడు:—చిత్రగుప్తా! భూలోకంలో ఈ రోజుతో ఎవరెవరి ఆయుష్షు పూర్తిఅవుతోందో చూసిచెప్పు?

చిత్రగుప్త:—చిత్తం యమధర్మరాజా! (పుస్తకంచూసి) మహాప్రభూ! ఈ రోజుపూర్తిగా ఆయుష్షునిండి చనిపోవువారు 16,375 మంది. అర్ధాయుష్షుతో చనిపోయేవాడు ఒక్కడే ఉన్నాడు మహాప్రభూ!

యము:—ఆ యర్ధాయుష్షువాడు ఎవడు?

చిత్ర:—వింధ్యాటవిలో మృకండుమహర్షికొడుకు మార్కండేయుడన్న కుర్రవాడు. నేటితో వానికి 16 ఏళ్లు పూర్తిఅవుతాయి.

యము:—సరే కింకరులారా!

కింకరులు:—చిత్తముదేవా!

యము:—మీరు వేర్వేరు దిక్కులకుపోయి, యీ రోజు చనిపోవు వారి ప్రాణాల్ని తీసుకురండు.

కింక:—చిత్తము దేవా!

(తెర)

## 6

[రంగము : ఈశ్వరుడు గుడిలో]

మార్క:— "శివశివశంభో! హరహరశంభో
శివశివశంకర! హరహరశంభో ॥శివ॥

కింక:—మార్కండేయా! ఇంకరా! ఈ రోజుతో నీ ఆయుష్షు పూర్తిఅయింది. ఇంకరా.

మార్క:—ఎవరదీ ?

కింక:—మేమూ ! యమకింకరులం.

మార్క:—నేనురాను. మీరుపొండు.

కింక:—నువ్వురాక తప్పదు. నువ్వురాకపోతే నిన్ను పట్టికట్టి తీసుకుపోతాం, ఇదుగోచూడు.

మార్క:—(గంట వాయిస్తూ)

శివశివ శంభో_హరహర శంభో
శివశివ శంకర_హరహర శంభో॥

కింక:—అమ్మో అమ్మో ! అమ్మో !

(యమకింకరులు నొప్పితో కేకవేస్తూ పారిపోతారు)

(తెర)

## 7

[రంగము: యమలోకంలో]

యము:—కింకరులారా ! ఏమీ ? ఉత్తచేతులతో తిరిగివచ్చేరు ?

కింక:—యమధర్మరాజా ! ఆ మార్కండేయుడు శివాలయంలో శివలింగం దగ్గర కూర్చున్నాడు. మేం రమ్మంటే రానన్నాడు.

యము:—ఆ ! రానన్నాడా ! మీరు బలాత్కారంగా తీసుకురాలేక పోయారు ?

కింక:—మహాప్రభూ ! మేం ఆ మార్కండేయుడి దగ్గరికి వెళ్లేసరికి అక్కడ శివలింగంలోంచి ఏదోగొప్ప తేజస్సు వచ్చింది ! మేం అతని దగ్గరకేనా వెళ్లలేక పోయాం.

యము:—ఆ ! అలాగా ! సరే. నేనే స్వయంగావెళ్లి ఆ ప్రాణాన్ని తీసుకొస్తాను.

(తెర)

## 8

[రంగము : శివునిగుడి]

(యముడు ఎనుబోతునెక్కి, చేతులోపాశం పట్టుకొని మార్కండేయుడున్న కోవిల్లోకి వస్తాడు)

మార్కం:—(గంటవాయిస్తూ)

శివశివ శంభో-హరహర శంభో
శివశివ శంకర-హరహర శంభో ॥

యము:—మార్కండేయా! మార్కండేయా!

మార్కం:— శివశివ శంభో-హరహర శంభో ॥
శివశివ శంకర-హరహర శంభో ॥

యము:—(కోపంతో) ఓహో! రావుకదూ! నే నెవరినో తెలుసా? యమధర్మరాజుని. నన్ను ఈ ప్రపంచంలో ఎవ్వరూ తప్పించుకో లేరు. నువ్వనగా ఎంత? రా!

మార్క:—(పాట) శంభో! శంభో! హరహర హరశంభో!

కావగరారా! కరుణానిలయా
బ్రోవగరారా! భక్తపోషణా ॥ శం ॥
అపరాధంబుల నేమి జేసితిన్
అకాల మరణంబేల శంభో!
నిన్నే నమ్మితి- కేలన్ బట్టితి
శరణుశరణు ఓ శంభో శంకర ॥ శం ॥

యము:—సరే. రావుకదూ! ఇదుగో కాలపాశం వేస్తున్నా కాచుకో

(శబ్దం ; శివుడు ప్రత్యక్షం)

శివుడు:—ఆగుము! ఆగుము! యమధర్మరాజా! ఆగుము. ఈ మార్కండేయుడు గొప్పభక్తుడు. నా శరణు పొందేడు. ఇతనికి చావులేదు. నీవు పొమ్ము.


యము:—చిత్తముదేవా శలవు.

శివు:—భక్తా! మార్కండేయా యముడు పోయేడు. ఇంక నీకు భయములేదులే. నీ భక్తికి చాలామెచ్చేను. నీవు ఎల్లప్పుడూ 16 ఏళ్ల బాలాకుమారుడవై చిరంజీవివై యుందువుగాక!

మార్క:—దేవా! ధన్యుడను.

(తెర)

## మనం రోజూ చూచే ముచ్చట్లు




"ఇంద" అని బిచ్చగానికి కాసింత ముష్టివేస్తేసరి, ఒక వందముష్టివాళ్లు తయారు! ఇలావుంది మన బీదవారి స్థితి!

---


# బిటాలాక్స

చాక్లెట్ భేదిబిళ్లలు

సుఖవిరేచ నౌషధము




ఇవి చాక్లెట్ భేదిబిళ్లలు. సుఖవిరేచనము కలిగించి మలబద్ధమును పోగొట్టి మంచి జీర్ణశక్తి నిచ్చును.

**పొట్లం 2 బిళ్లలు 1 అణా.**

అన్నిచోట్ల దొరకును.

Stockists : M/s DADHA & Co., P. T. MADRAS.

తయారుచేయువారు:

**BOMBAY TABLET MANUFACTURING CO.**

Post Box No 2092, BOMBAY. 2.

# చిన్నీ-పిన్నీ కథల పాటలు

రచన : సూరంపూడి భాస్కరరావు.

చిన్ని

పిన్నీ పిన్నీ వచ్చావా ?
చిన్నికి కథలూ చెబుతావా ?

పిన్ని

చిన్నీ చిట్టీ వచ్చేనే,
వెన్నెట్లో కథచెబుతానే
మంచంవాల్చుకు కూచుంటే
మంచివియెన్నో చెబుతానే.

చిన్ని

అన్నారారా కూచోరా
పిన్నొచ్చిందీ కథవిందాం,
చెల్లీరావే కూచోవే
పిల్లలమంతా కథవిందాం ॥

పిన్ని

## జాబిల్లి కథ

అదిగో అదిగో చూచావా ?
అందాలొలికే జాబిల్లీ
మబ్బులచాటున దాగాడూ
మళ్లీ అదిగోవచ్చాడు. ॥

ఒకనాడెప్పుడో ఈలాగే
పకపకనవ్వే జాబిల్లీ
దబ్బున దబ్బున దాకుంటూ
దాగుడు మూతాలాడాడూ ॥

ఆకాశంలో తారేడే
అరవైలక్షల చుక్కలతో
ఆటలు ఆడే జాబిల్లీ
అల్లరిపనులకి పోయాడూ ॥

పురుగూ పుట్రా ఉంటాయీ
పోకుము దుబ్బులలోకంటూ
అమ్మాచెప్పిన మాటలనీ
ఆజాబిల్లీ వినలేదూ

దబ్బునచాటుకి పోగానే
దుబ్బులు అడ్డం వచ్చాయీ
'సరికే' అంటూ జాబిల్లీ
చల్లగ దుబ్బుల దూరాడూ ॥

పుట్టకిపైన దుబ్బుందీ,
పుట్టకిలోనా పాముందీ
పుట్టనిచూడని జాబిల్లీ
పుట్టమీద నిల్చున్నాడూ ॥

తలుపుదగ్గరా ధ్వనిఐతే
తలపైకెత్తీ చూచిందీ,
పుట్టలోని నాగునిబిడ్డా
పుట్టవెలుపలికి వచ్చిందీ ॥

పామూపిల్లకి పడగుందీ
పడగమీద నొకమణిఉందీ
మణికిరుప్రక్కల మెరిసేటీ
మంచీముత్యపు కనులున్నాయ్



కనులనుచూచీ జాబిల్లీ,
మునివ్రేళులతో ముద్దాడి
పిల్లాత్రాచుని ఆడిస్తూ
తల్లిదగ్గరికి వచ్చాడు. ॥

చుక్కలు ఆటని మరిచాయి
చుట్టూమూగీ చూచాయీ
సన్నని త్రాచు బాగుందీ
జాబిల్లీ ఆడించాడూ ॥

ఇట్టే అమ్మావచ్చిందీ
'ఏమిట్రా చేస్తున్నావూ' ?
అంటూ త్రాచును చూచిందీ
అమ్మకు ఎంతో భయమైందీ॥

జాబిల్లీ వదిలెయ్యమ్మా
బాబయ్యొస్తే కొడతారూ
పాములనోట్లో విషముందీ
పాములజోలికి పోరాదు. ॥


పాములనోట్లో విషముంటే
పాములుతామే చావవటే ?
అంటూనవ్వేను జాబిల్లీ
అమ్మామాటలు వినలేదు. ॥

గోధుమవన్నెల నాగన్నా
గొల్లలగూడెం పోయాడూ
గొర్రెలకమ్మటి పాలల్లో
గంటెడు నాగుడికిచ్చారూ ॥

చర చర పుట్టికి పోయాడూ
చుర చుర చుట్టూ చూచాడూ
బిడ్డనికానక నాగన్నా
బెంబేలెత్తీ పోయాడూ ॥

దుబ్బులబైటికి వచ్చాడూ
తోకమీద నుంచున్నాడూ
అదిగోబిడ్డని జాబిల్లీ
అరచేతుల్లో పట్టాడూ ॥

బుస బుసమంటూ నాగన్నా
బుస్సలు కొడుతూ నాగన్నా
పడగనువిప్పీ నాగన్నా
పరుగెత్తాడూ నాగన్నా



భయపడ్డాడూ జాబిల్లీ
పసికట్టాడూ నాగన్నా
కాటేశాక బిడ్డను తీసుకు
కలుగుకు పారిపోయాడూ ॥

జాబిల్లికి విషమెక్కిందీ
చాపచుట్టుగా పడ్డాడూ
చుట్టూ చుక్కలు చేరాయీ
చూచీగొల్లున యేడ్చాయి॥

అమ్మాపరుగున వచ్చిందీ,
అన్నీ మందులు ఇచ్చిందీ,
మందులువృథ ఐపోయాయి
మంత్రంవృథ ఐపోయిందీ॥

భోరున భోరున ఏడ్చిందీ
హోరునదుబ్బుకు పోయిందీ
నాగన్నా మానాగన్నా
నాబిడ్డని బ్రతికించయ్యా ॥

'నీబిడ్డంతో చెడుబిడ్డా'
నాబిడ్డను దొంగిలినాడూ
అతడికి అంతేకావాలీ
అట్టివారు బ్రతకేరాదూ ॥

అట్లా అనకుము నాగన్నా
అతడేనాకొక ఆధారం
నీబిడ్డంటే నీకెంతో
నాబిడ్డంటే నాకంతే ॥

'తల్లీ' నిజమే ఆతణ్ణి
మళ్లీ బ్రతికిస్తానమ్మా
కానీ యేటా ఓసారీ
కాటేస్తా నాబిడ్డణ్ణి ॥

బిడ్డనిమాత్రం బ్రతికిస్తే
బిందెడుపాలూ పోసేమూ
ఏటానీవూ కాటేస్తే
ఏటామళ్లీ బ్రతికించూ ॥


'నీనోమమ్మా నాతల్లీ'
నీబిడ్డడు నీకుంటాడూ
అల్లరిచేసే బిడ్డల్ని
ఆమాత్రం శిక్షించాలీ ॥

అప్పట్నుంచీ జాబిల్లీ, ఇప్పటిదాకా ప్రతియేడూ,
పాముకాటుని తింటాడూ, పాపం! అల్లరిజాబిల్లీ ॥






# బాల కాశీమజిలీలు




రచన: "కొండపల్లి వెంకటరామదాస్" తుని.

## 9వ మజిలీ

తొమ్మిదవ మజిలీకి, తాతయ్య బాలయ్య మెల్లగా పూర్వం శ్రీకృష్ణ దేవరాయలు పరిపాలించిన హంపీ విజయనగరం చేరుకున్నారు. అక్కడ వున్న శిధిలమైన స్థూపాలు భవనాలు, రాజ మందిరాలు, దేవాలయాలు మొదలైన వెన్నో ఆంధ్రుల ప్రభ తెలిపేవి చూచాక, బాలయ్య ఈ విజయనగర సామ్రాజ్యము యొక్క ఉచ్ఛస్థితికి కారణుడైన తిమ్మరుసు మహామంత్రి గురించి అడిగితే, తాతయ్య, తిమ్మరుసు మహామంత్రి యొక్క దేశభక్తిని, యుక్తిని చాటే ఒక కథ నిలా చెప్తున్నాడు.

## సర్దార్ సాయబు కథ

బాలయ్యా! శ్రీకృష్ణ దేవరాయలు, మహామంత్రి తిమ్మరుసు సాయం వల్ల, బాగా పరిపాలిస్తూన్న కాలంలో, ఒకనాడు విజయనగర పట్టణపు ఒకానొక సత్రంలో, రాత్రిసమయంలో ఒక పరదేశ వాసుడైన ఒక సాయబు నిద్రపోతున్నాడు. అతనికి కొంచెం దూరంలో క్షయరోగి అగు ఒక గొల్లవాడు కూడా పడుకున్నాడు. ఈగొల్ల క్షయవల్ల మాటిమాటికి దగ్గుతూ వుంటే, సాయబుగారికి నిద్ర పట్టలేదు. అతనికి కోపం వచ్చి "అరే భాయ్ ఛూప్రో! ఛూప్రో!" అన్నాడు. కానిఆరోగాన్నెవరు ఆపగలరు! వెర్రిగొల్ల వూరికే దగ్గుతూ వున్నాడు. దాంతో, తురక పిల్లేమో, కోపం వచ్చేసి ఒక్కసారిగా తన దగ్గ ఉన్న కత్తితో ఆవెర్రిగొల్లడి పీక నరికి పారేశాడు! అయితే ఆతురకని మాత్రం వూరుకున్నారా!

వెంటనే అక్కడవున్న వాళ్లు సాయబుని సిపాయిలు కొప్పగించారు.

మర్నాడు ఈ సాయబును శ్రీకృష్ణ దేవరాయలు నిండు సభలో విచారణకు పెట్టేరు. మామూలుగ జరిగిన సంగతంతా విని కృష్ణరాయలు, "అప్పాజీ! దీని సంగతి తేల్చండి" అని తిమ్మరుసు మంత్రికే వదిలి పెట్టారు. అప్పుడు తిమ్మరుసు మంత్రి క్షణం ఆలోచించి ఏం చేశాడనుకున్నావ్! "ఏమ్! సిపాయిలు! ఈ సాయబును తక్షణం వదలేసి, ఈతనికి మంచి దుస్తులు కట్టుకో నిచ్చి, ఈతనిని రాజమందిరాలలో గల 'అతిధి భవనం' లో బస ఇవ్వండి" అని సిపాయిలకాజ్ఞచేసి సేనానాయకునితో ఇలా అన్నాడు. "ఓ సేనానీ! ఈరోజు నుండి, ఈ సాయబును రెండు వందల సైన్యానికి సర్దార్ చెయ్!"

తిమ్మరుసు యొక్క వింత చర్యకి అందరూ తలోలాగ అనుకున్నారు. గొప్ప నేరంచేసిన వాడికి ఉచిత మర్యాదలా! అని న్యాయాధిపతులు విసవిస లాడేరు. రాయలుకూడా కోపమొచ్చింది. కాని చిన్నప్పట్నించీ పెంచి పెద్దచేసిన తిమ్మరుసు నేమీ అనలేక పోయినాడు. రాయలకే సాహసం లేనప్పుడు, మిగతా సభికు లెలా సాహసించ గలరు తిమ్మరుసు మంత్రి నెదుర్కొనటానికి? మొత్తం మీద వెర్రిగొల్లని చంపేసినసాయబు "సర్దార్ సాయబ్ జీ" అయ్యేడు! అయితే సాయబ్ జీ కూడా తనకు లభించిన ఈ క్రొత్త హోదా చూచి ఆశ్చర్యపడక పోలేదు. అయినాసునాయాసంగా దొరికిన మహేంద్ర పదవి ఎలావదల గలడు? హాయిగా సాయబుగారు కాలం వెళ్లబుచ్చసాగేడు.

ఇలా కొన్నాళ్లు గడచినై. ఇంతలో హఠాత్తుగా ఢిల్లీ చక్రవర్తి ఆజ్ఞ వలన చాల పెద్దసైన్యం తీసుకుని, సేనాధిపతియైన నసీర్ ఖాన్, విజయనగర పట్టణ పొలిమేరలో డేరాలు వేయించాడు. ఈవిషయం చారుల వలన తిమ్మరుసు మొదలైన వారందరకూ తెల్సింది. సేనానాయకు లింత హఠాత్తుగ సైన్యం ఎలా సిద్ధం చేయటం అని కంగారు పడ్డారు. అందరూ తిమ్మరుసును శరణు

వేడారు. తిమ్మరుసు అందరికీ అభయమిచ్చి, సర్దార్ సాయబ్‌ను పిలిపించాడు. సాయబ్ వచ్చి తిమ్మరుసుకు సలామ్ చేసి నిలబడ్డాడు. అప్పుడు తిమ్మరుసు సాయబుతో అన్నాడు గదా! "ఏయ్! సాయబు సర్దార్! నీవు రాజోచితమైన దుస్తులూ, చిహ్నాలూ, ధరించుకొని, పంచకళ్యాణి గుఱ్ఱం మీద, జోడు సూరకత్తులు మొలను ధరించి తుంగభద్రా నదీతీరాన్ని వున్న నసిర్‌ఖాన్‌కు నేనిచ్చే ఒక వుత్తరాన్ని పదిలంగా తీసుకొని వెళ్లి ఇవ్వాలి తెలిసిందా?"

సాయబ్ చంకలేగరేస్తూ, సరేనన్నాడు.

ఇంక అడ్డేముంది సాయబుగారికి? మంచి రాజబట్టలు కట్టుకుని జోడుసూరకత్తులు మొలనుంచుకుని పంచకల్యాణి గుఱ్ఱం మీద తిమ్మరుసు వ్రాసిచ్చిన జాబును తీసుకొని నసీర్‌ఖాన్ దగ్గఱకు వెళ్లి ఆజాబు నిచ్చాడు. నసీర్‌ఖాన్ ఆజాబును విప్పిచూచి నవ్వటం మొదలెట్టి, ఆజాబుమీద తుసుక్కున ఉమ్మివేశాడు. అసలు ఆజాబులో తిమ్మరుసు వ్రాసిందేమిటంటే "ఓడి పోయినాము" అని. ఆసంగతి సాయబ్ సర్దార్‌కేం తెలుసు? తన సర్కార్ జాబును అవమాన పర్చేడన్న పౌరుషంలో వళ్లుతెలియక చటుక్కున తన దగ్గఉన్న సూరకత్తితో నసీర్‌ఖాన్ తల నరికి పారేశాడు. వెంటనే అక్కడున్న సిపాయిలిద్దరూ సాయబును చంపుదామని మీదకొచ్చారు. కాని సాయబు తక్కువ ఘటమా! ఆయిద్దరి సిపాయిలను క్షణంలో హతమార్చేశాడు.



ఆశ్చర్యం! ఇంతలో

ఎక్కడనుంచో పెద్దసైన్యం వచ్చి, ఏమరపాటు నవున్న ఢిల్లీ చక్రవర్తి సైన్యాన్ని హతమార్చటం మొదలెట్టింది. మన సాయబు కూడా ఈక్రొత్తగా వచ్చిపడిన సైన్యానికి సాయపడి తన కర్తవ్యం తను చేశాడు. మరికొంత సేపటిలో ఆ ఢిల్లీసైన్యం పూర్తిగ సంహారం చేయబడ్డది. అప్పుడు తెల్సుకున్నాడు మన సాయబు! ఆ విధంగా ప్రళయంలా వచ్చిపడిన సైన్యం, తిమ్మరుసుమంత్రి ఆజ్ఞచే పంపబడ్డాయ్ అని, మహా సంతోషంతో మళ్లా తనగుఱ్ఱంమీాద బయల్దేరి తిమ్మరుసుకీ వార్త చేరవేశాడు. తిమ్మరుసు అతనుచేసిన పనికిమెచ్చి, సర్దార్ సాయబు హోదా మరికాస్త ఎక్కువ చేశాడు.

ఇదివరకు తిమ్మరుసు చేసిన పనికి మూతులు ముడుచుకొన్న వాళ్లంతా ఇప్పుడు సిగ్గుతెచ్చుకుని, తిమ్మరుసు మంత్రిని చాలా బాగా పొగిడారు. చూడు బాలయ్యా! ఇలాంటి యుక్తులలో ఎల్లప్పుడూ పనిచేసి, విజయనగర సామ్రాజ్యమునకు ఘట్టి పునాది వేసి, తర తరాల ఆంధ్రులప్రభ వ్యాపింప చేశాడు తిమ్మరుసు మంత్రి. బాలయ్యా! ఈ కథ జ్ఞాపకాని కొచ్చేటప్పుడు నీవు కూడా ఆంధ్రుడవే అన్నమాట మరచిపోకుండా, ఎప్పుడూ ఆంధ్ర దేశముయొక్క గొప్పస్థితి కే తోడ్పడుతానని మనస్సులో అనుకుని శపథంచేయాలి! తెల్సిందా! అని తాతయ్య కథముగించగా బాలయ్య ఎంతో ఆనందంతో, అలానే చేస్తాను తాతయ్యా అని తాతయ్యకు హామీా యిచ్చి, తర్వాత మజిలీకి మూటాముల్లె కట్టూన్నాడు. మళ్లా మజిలీలో కలుసుకుందాం, ఏం!!!



# వింతమాటలు • వింతమాటలు • వింతమాటలు

## "క"

బాలా!

మొదటి అక్షరం ఆఖరి అక్షరం 'క' వుండి, ఎటుతిప్పి చదివినా ఒకేమాట వచ్చేపదాలు కొన్ని కూర్చాను. ఇదుగో చదువు.

కల్లనోల్లక
కడనడక
కడుపుడుక
కవ్వమివ్వక
కలరాలక
కలహాలక
కయ్యాసెయ్యక
కంటకారికాటకం
కపాలపాక
కపోతపోక
కరిమకరికమరిక

## "కా"

కాలవలకా?
కామాలుమాకా?
కామాక్షిమాకా?
కాలేజీలేకా?
కానీ, నీకా?
కాననకా?
కాపులతలపుకా?

## పట్టణములమజా

బాలా!

పట్టణములు, నగరముల పేర్లతో మజామాటలు కూర్చాను. ఇటునుంచి అటు, అటునుంచి ఇటు చదువు—

మద్రాసుద్రామ
కలకత్తాకలక
కరాచీరాక
బొంబాయిబాంబా!
గుజరాతీరాజగు....
జామనగర్ గన, మజా
బరంపురంబ!
బందర్కదంబం
కడపలోపడక
కర్నూలునూర్నక
రామేశ్వరాశ్వమేరా!
కొలంబో లంకో?
లంకలోకలం
రాజామండ్రిమజారా
టిబెట్ బేటి
ఇరాన్ రాయి
హంగేరీగేహం

కూర్పు: బి. రాధాకృష్ణరెడ్డి

# బొమ్మల పద్యం

విత్తముగలవాని
వీపు పుండైనను
వసుధలోన జాల
వార్త కెక్కు....





పేదవానియింట
పెండ్లైన ఎరుగరు !
విశ్వదాభిరామ
వినుర వేమ !

సంపాదన : 'కళింగ బాలగంధర్వ' (బూరవెల్లి)




# అమాయకపు గొబ్బి

పండుటాకుల పల్నాటి అడవిలో నాగులేరు తీరాన ఆవులను కాచుకుంటూ ఆలకిస్తున్నది గొబ్బి.

గొబ్బి స్నేహితురాలు మంగళం కూడా గోవులను కాస్తూన్నది. గొబ్బియేమి చెప్పితే అది అర్థమైనా, కాకపోయినా వినడం మంగళ కలవాటు.

"మందలలో ఉండేవాటికి మందమతులుంటాయే మంగళా!" అన్నది. "మందమతి అనేమాట అందుకే పుట్టింది" అని సమర్థించుకుంది గొబ్బి.

మళ్లీ అన్నదిగొబ్బి: "చూడు! బాతులను కనిపెట్టు. ఎంత బుద్ధిహీనమైనవో కాస్త ఎగరగలవు- బాగా ఎగర్లేవు కాస్త యీదగలవు - బాగా యీదలేవు. నీళ్ల సరిగా ఉండలేవు. భూమిమీదా సరిగా ఉండలేవు.

"చిన్నదానివైనా నీ మాటల్లో మహాత్యం ఉందే గొబ్బీ!" అనేది మంగళ.

భావాల్లోనూ కలల్లోనూ స్వేచ్ఛగా తిరిగేది గొబ్బి. దాని చిన్నయాత్మ భావప్రపంచంలో ఉయ్యాలలూగేది. తమ గాన మహాత్యం తమకు తెలియకుండానే పొద్దస్తమానం హాయిగా ఎట్లా కోకిలలు పాడుకొంటాయో అట్లాగే గొబ్బి భావతరంగాలు ప్రపంచాన్ని దాటిపోతూండేవి.

"విను ఆ మైనా ఎట్లా కూస్తున్నదో! మైనాలమోహం చిట్టడవుల చిగుర్లల్లోగాని తెలియదు. కాసేపు ఓ చెట్టుమీద, కాసేపు ఓకొమ్మ మీద, కాసేపు ఎగరడం, కాసేపు తిరగడం.

రచన:
శిష్ట్లా ఉమామహేశ్వరరావ్

ఏమి దాని పరవశం! మనుష్యుని కన్నా ఎంత బలమైన కూతో దానిదివిను. మనుష్యుని పిడికిలి లోకిగూడా సరిగారాదు.:వినువిను. మనతో మాట్లాడుతుందేమో! మారురూపంలోఉన్న ఎవరైనా రాజకుమారుడేమో!

"పైనచూడు, ఆ యెగిరిపోయే పిట్టలనుచూడు. అవి గుంపులుగా ఎట్లా ఎగురుతూంటాయో! ఒక్కటిగూడా తప్పించుకోదు గదా. ఏమి వాటిస్వేచ్ఛ! ఎంత పైకి ఎగిరిపోతాయి! ఆ డేగ చూడు ఎంతెత్తు ఎగురుతుందో. మనంగూడా ఎగిరిపోయే శక్తిఉంటే బాగుండునే మంగళా!" అని అంటూనే తన మాటల దూకుడుకు తానే తూలిపోయేది గొబ్బి.

ఒకసారి మంగళ ఒంటరిగా అడవికిపోయి పుల్లల మోపెత్తుకుని ఆవులను తోలుకుంటూ ఇంటి కొచ్చేటప్పటికి ఆలోచిస్తూ ఆలోచిస్తూ అరుగుమీద కూర్చున్న గొబ్బి: "మంగళా ఇటుచూడు! వాయువు ఎందుకు వీస్తుందో తెలుసా?"

"నాకు తెలియదు గొబ్బీ! నీకు తెలుసా?"

"అవును నాకు తెలుసు. ఈ ప్రపంచం చూస్తున్నాగదా! పుట్టిన ప్రతిదీ పెరగాలి. పెరుగుతున్న ప్రతిదీ తిరగాలి. పిట్టలు ఎగురుతాయి. పురుగులు పాకుతాయి. పశువులు పరుగెత్తుతాయి. కప్పలు గెంతుతాయి. ఒక్క చెట్లూ చామలూ మాత్రమే జరగవు. అవికూడా పెరుగుతాయిగనక అటు ఇటూ కదలుతాయి, వాటిని కదిలించడానికే వాయువు వీస్తుంది. వాటంతటవి చేసుకోలేని పని వాయువు చేస్తుంది. వాటిని వంచుతుంది. వాటిని గలగలలాడిస్తుంది. వాటికి వాయువే ఆధారం. వాయువు కవన్నీ పెంపుడు పిల్లలు."

"నువ్వసలు దేవతవే గొబ్బీ. నీ దగ్గిర దేవతా మహాత్యం ఉందే! అయితే ఒక్క రహస్యం చెప్పు, పాటపాడే పిట్టలు పొద్దస్తమానం పాడుతైగదా. గ్గ్ మర్నాడు మొదలెడతైగదా! వాటిఆలోచన లేమిటో? ఏమనుకుంటయ్యో?"


"చూడు మంగళా! ఏ పిట్ట గూడా తన దగ్గిరించుకుందామని ఏ యోచనా పెట్టుకోవు. ...

ష్యుని మనస్సట్లాగాదు. ఎప్పుడూ ఏదో అనుకుంటూనే ఉంటుంది. మెల్లిగానైనా అనుకుంటుంది. రహస్యంగానైనా అనుకుంటుంది. మనలో కొన్ని యోచనలు మాట్లాడుతాయి—కొన్ని పాడుతాయి—కొన్ని దుఃఖిస్తాయి. ఒక్కొక్కప్పుడు మనకు మనకే తెలియదు. పిట్టఅట్లాగాదు. పాడినంతసేపు పాడుతోంది. పాట ఆపితే పవ్వళిస్తుంది. లేకపోతే మేతతింటుంది.''

"సరేలేవే గొబ్బీ. ఇంట్లోకి పోయొస్తా. గొడ్లకునీళ్లు పెట్టాలి."

అట్లాగే ఆ అరుగుమీద ఆలోచిస్తూ కూర్చున్నది గొబ్బి, దాని సుందరవదనంమీద అమాయికం, ఆనందం అల్లుకుపోయున్నాయి. వాయువువీస్తూ చెట్లనీడలను చెదిరిస్తుంటే చూస్తూ కూర్చుంది. ఆకాశంమీద అట్లాగే నిలిచి ఉండేవి మేఘాలు. ఒక్కొక్కసారి గిరుగిరుమని తిరుగుతూ ఒకదాన్నొకటి వేటాడేవి. ఈ విశాల ప్రపంచంమీద మేఘాలెట్లా పుట్టుతాయో పెరుగుతాయో చివరకు కరుగుతాయో అట్లాగే గొబ్బి హృదయంలో మేఘాల చిత్రాలు పుట్టేవి పెరిగేవి కరిగిపోయేవి.

## పోలికలు



రచన: వెంకటేశ్వరరావు, (రాజమహేంద్రవరం)

# చెప్పండి !

## బాలా!

మీ అన్నల్ని, అక్కల్ని, అమ్మని, నాన్నని, పెద్దవాళ్ళని ఎవర్నీ అడగకుండా ఈ దిగువ మాటలు పూ ర్తిచేయగలవా ?

—డు త : దీనికి రాముడంటే భక్తి.

—డు త : దీనికి నిప్పు అంటే ప్రీతి.

కూర్పు: "శేరావు" చిలకలపూడి

---

## మబ్బులు

రచన: తాండవ శివశాస్త్రి

చిటపట - చినుకులు
దుప్పటి - రేకులు
తడిసెను - వానకు
ఎండకు - ఎండవు
నిప్పుకు - కాలవు
ఎక్కడ - చేసిరి

భూంమీదా ?
ఆకాశం నా ?

అంతటకలిసి
తయారైనవి

అవిగో మబ్బులు
బాలల్లారా
అవియే మబ్బులు
బాలికలారా

## మేఘం

రచన : "వ్యాధా"

దొర్లిపొయ్యే
మేఘమయ్యా
వర్షమిచ్చి
వెళ్లవయ్యా

వర్షమిచ్చి
వెళ్లితేను
డబ్బు ఒకటి
నీకుయిస్తా

డబ్బులెన్నో
నీకువుంటే
రూకలైనా
చెయ్యవచ్చు

రూకలైదు
నీకువుంటె
'బాల' నైనా
చదువవచ్చు.



# ఎవరు దిక్కు

రచన: డి. శ్రీనివాసరావు, (మదరాసు)

---

అర్ధరాత్రి. కటికిచీకటి. ఆరోజు అమావాస్య కూడాను. అంతే గాదు! ఆకాశం ఆకాశం అంతా కారు మబ్బులతో నిండివుంది. ఎంత చీకట్లో! అంతచీకట్లో సముద్రం మధ్యన ఒక ఓడవుంది. ఆ ఓడ ఒడ్డుదాటి వందమైళ్లు దూరం వచ్చింది. ఆఓడనిండా సిపాయిలు వున్నారు. వాళ్లు ఉత్తరంగా వున్న ఒకవూరుకి పోవాలి. అంతచీకట్లో సముద్రం మధ్యనవున్న ఆఓడలో వాళ్లకి వుత్తరం ఏదో, దక్షిణం ఏదో ఎలా తెలుస్తుంది? అయోమయంగా వుండదూ! పొరపాటున గనుక ఓడ పడమటి దిక్కుకు వెడితే అమాంతంగా శత్రువులు వచ్చి పట్టుకుంటారు. పడమటి దిక్కునవున్న వూళ్లల్లో శత్రులు వున్నారు. ఓడలో వున్న వాళ్లందరికి భయంకాదూ? పగలయితే ఏ భయం వుండదు. ఎందుచేతనంటే సూర్యుడు కనిపిస్తూ వుంటాడు. ఉత్తరం ఏదో, పడమట ఏదో తెలుస్తూ వుంటుంది. మరి ఆరాత్రి ఓడలోవున్న వాళ్లు ఎల్లాగ వుత్తరం దిక్కుకి పోయేది? వాళ్లకి వుత్తరం దిక్కు ఎవరు చూపిస్తారు? వాళ్లకి ఎవరు దిక్కు?

మీకు మేష్టారు చెప్పే వుంటారు దిక్కులు ఎల్లా తెలుసుకోవాలో. పొద్దున్నే సూర్యుడు వుదయిస్తాడు. అప్పుడు సూర్యునికి ఎదురుగుండా చేతులు చాచి నిలబడాలి. సూర్యుడు వుదయించిన దిక్కు తూర్పు. సూర్యునికి ఎదురుగుండా అంటే మీవెనుకవైపు పడమర. మీకుడిచెయ్యి చూపించేదిక్కు దక్షిణం. మీ ఎడమచెయ్యి చూపించే దిక్కు వుత్తరం. పగలు అయితే ఏవూరికయినా

# లటుకు - చిటుకు.



కోతల సందులో ఒకనాడు లటుకు చిటుకు కలుసుకొని మాట్లాడు తున్నారు.

లటుకు:-"నేనుమరి పుస్తకం చదవఖ్ఖర లేదురా! అందులోని పాఠాలన్నీ కంఠతా వచ్చేశాయి!!"

చిటుకు:-"అంతేనా!- నేనసలు పుస్తకమే కొనవలసిన అవుసరంలేదు; ఆపుస్తకం అచ్చు వెయ్యక ముందే, అందులోని పాఠాలన్నీ నాకు కంఠతా వచ్చేసి ఉన్నాయి!!"

* * *

ఇంకొకనాడు డచ్చిల వారి వీధిలో:

లటుకు:-"మీనాన్న అంతనల్లగా ఉంటా డేమిరా? అచ్చు మసి బొగ్గులా నల్లగా ఉంటాడు-"

చిటుకు:- మా నాన్న బ్లాక్ మార్కెట్‌లో గొప్ప పేరు సంపాదించాడుగదూ! అంచేతే!"

* * *

ఒకసారి బొంకుల బడినుండి వచ్చేస్తూ:-

చిటుకు:-"ఈపూట నాకు తలనొప్పి అని సాకుచెప్పి బడి ఎగగొట్టి వచ్చేస్తున్నానురా!"

లటుకు:-"నేను కూడా, ఈపూట నాతలకాయను ఇంటిదగ్గర మరచిపోయి వచ్చేనని చెప్పి బడి ఎగవేసి వస్తున్నానురా."

* * *

# మనిషి-జంతువు

రచన: నిట్టల శ్రీరామమూర్తి (మదరాసు)

ఎవడేనా మోటుగావుంటే: "ఓరిపశువా!" అంటారు. "గాడిదలా తిరక్కబోతే చదువుకోకూడదురా!" అంటాడు ఓ తండ్రి కొడుకునుచూసి. ఇల్లాగే మనలోని లోపాలకి, జంతువుల గుణాల్ని పోలికతెచ్చి, వాటిని అవమానపరుస్తూంటాము!

కాని, మనకంటే మంచిగుణాలు జంతువుల్లోనే ఉన్నాయి! జంతువులకంటే అన్యాయంగానడచుకునే మనుష్యులు మనలో ఉన్నారు!

పశువంటే పాడిపంటలకిప్రాణాధారం. దేశసంపదకి ముఖ్యం. దేశం అవసరాలు గుర్తించకుండా సోమరితనంగా తిరిగే ధనవంతుల కన్నా, దేశానికి ఎదురుతిరిగే దేశాభిమానులకన్నా ఇది ఎన్నో రెట్లు నయం! చాకిరీచేసేవాళ్ళకన్న చేయించుకునే వాళ్ళయెడలగౌరవం ఉండే ఈ మనుష్యులికి పశువు మోటుతనంమాత్రమే కనిపిస్తుంది!

### గాడిద

ఇంక, గాడిదసంగతిచూస్తే ఓర్పుకి పెట్టిందిపేరు. చాకలాడి మూటలు మోసి మోసి విశ్రాంతి సమయంలో తిరుగుతూంటే గాడిదతిరుగుళ్లు అని ఆక్షేపించటం మంచిదికాదు.

ఏపనీపాటూ లేకుండా వీధుల్లో జల్సాగాతిరిగే కుర్రాళ్ళకన్న ఇదే మేలు.

### కుక్క

కుక్కవిషయంలో చూడండి "ఛీ ఛీ" అని తోలేస్తారే కాని దానికున్న విశ్వాసం, ప్రేమా మనుష్యుల్లో చాలా తక్కువని గట్టిగా చెప్పగలను. ఉపకారికి అపకారంచేసే ఈ విపరీతపు రోజుల్లో కుక్క మంచి గుణపాఠం నేర్పుతోంది.

### చీమలు

తనూ, తనపొట్టా, తనవాళ్లూ అని బ్రతికే ఈ మనుష్యులకంటే సముదాయంగా కలిసిమెలిసి సంపాదించి, అందరూ అనుభవించే ఆ చీమలే ఉత్తమమైనవి.

అడవిజంతువుల్లో కూడా ఒకే జాతికిచెందినవి ఎప్పుడూ కలిసియే వుంటూ, ప్రాణాల్ని కాపాడుకుంటూ, అన్యోన్యంగా ఉంటాయి. మరి, మన సంగతిచూస్తే—అవతలవాడిని క్రిందికి లాగెయ్యాలనే అసూయ, ఒకళ్ళకి ఫస్టు మార్కులు వస్తే, తను తెచ్చుకోడం మానేసి, వాడికి వచ్చేయని ఏడ్చే స్కూలు పిల్లలూ—చిన్నలనుంచి పెద్దలవరకూఉన్న ఈఅసూయ—పీటితో బాధపడుతూ తగవుల్లో తగుల్కొని ఉంటాయి మన మనస్సులు.

కొందరు పిల్లలకు నోరులేని జంతువుల్ని బాధించుతే సరదా. వాటిని రాళ్ళతోను, కర్రతోను కొడతారు. పాపం! కాని, మనలో కూడా నోరులేని జంతువులను ప్రేమించి, ఆదరించేవాళ్లు లేకపోలేదు. జట్కావాడు గుర్రాన్ని, త్వరగా వెళ్లాలని బాదుతూంటే "అబ్బా! కొట్టకు! నెమ్మదిగానే పోనియ్యి" అనే చిన్నపిల్లలు చాలామందివున్నారు.

అంచేత మనం నేర్చుకోవల్సిన మంచిగుణాలు జంతువుల్లో చాలా వున్నాయి. జంతువులు మనకంటే తక్కువని తోసిపారేయకూడదు.


# తాజా
## చెరకు పంచదార...

స్వీట్స్‌లో ఉపయోగించే వస్తువులలో తాజా చెరకు పంచదార, శుద్ధమైన గ్లూకోజు చాలాముఖ్యమైనవి. సావరిన్ స్వీట్స్‌లో శ్రేష్ఠమైన, పరిశుద్ధమైన పంచదార, గ్లూకోజు ఉపయోగించబడ్డవి. మీకు ఏది రుచో చూడడానికి మా దగ్గర ఉన్న కొన్నిరకాలు తీసుకొని చూడండని మా సలహా. మా స్వీట్స్ చాలా రుచిగా ఉంటవని ఆపేక వేలమంది పిల్లలు మాకు చెప్పారు...వాళ్లకు తప్పకుండా తెలుసు.



దేశమంతా ఆదరించబడినవి



సావరిన్ స్వీట్స్
కె. సి. పి. తయారీ




## కాగితం కరువు

టీచర్:-సోమూ! అశోకుని కాలమున స్థూపాలు మనకేమి తెలుపుచున్నవి ?

సోము : ఆ కాలములో కూడ కాగితం కరువని తెలియుచున్నది.

సంపాదన : పాలుపట్ల నారాయణరావు (నంద్యాల)

## గుండీలు

లెక్కల మేష్టరు : సోమూ! నీ కోటుకి ఎన్ని గుండీలు ఉన్నాయిరా !

సోము : (లెక్కపెట్టి) ఐదండీ !

మేష్టరు : నేను నాలుగు గుండీలు తీసుకున్నాననుకో - అప్పుడేమవుతుంది ?

సోము : మా నాన్న తంతాడండీ !

సంపాదన: దిగవల్లికృష్ణమూర్తి (ఏలూరు)

## రైటాంగిల్

జామిట్రీ మేష్టారు : సోమూ ! రైటాంగిల్ (Right Angle) అంటే ఏమిటిరా ?

సోము:-లెఫ్టాంగిల్ కి ఎదురుగా వున్నది రైటాంగిల్ సార్ !

సంపాదన: మాకిరెడ్డి సూర్యనారాయణ (ఒక్కా)

## కాళ్లు పీకు

[రామూ, సోమూ కాలినడకన ప్రయాణం చేస్తున్నారు]

రాము : సోమూ ! ఇంకా మనం పదిమైళ్లు నడవాలి. కాళ్లు పీక్కుపోతున్నాయి!

సోము : ఇంతేకదా ! ఇద్దరము చెరొక అయిదుమైళ్లు నడిస్తే చులాగ్గా వెళ్లిపోతాం !

కే. వి. ఎం. సత్యనారాయణమూర్తి (విశాఖపట్నం)

## సున్నా విలువ

మేష్టరు: ఒరేయ్ ! ఎన్ని మార్కులొచ్చాయిరా లెక్కలలో నూటికి ?

కుర్రాడు: రెండు సున్నాలండి.

మేష్టరు: అదేమిటిరా! మతి పోయిందా ఏమిటి?

కుర్రాడు: లేదండి. ఏభైకి ఒక సున్నా వేశారండి. అంచేత నూటికి రెండు సున్నాలని చెప్పేనండి.

## ఎవరు ముందు?

కొడుకు ఏడుస్తూ తండ్రి దగ్గరి కెళ్లాడు.

తండ్రి: ఏమిరా బాబూ ఏడుస్తున్నావు?

కొడుకు: రామం కొట్టేడండీ (ఇంతలో రామం వచ్చి)

రామం: నన్ను వాడు కొట్టేడండి!

కొడుకు: ఆఁ! ఆఁ! నేను మెల్లిగా కొడితే వాడు గట్టిగా కొట్టేడండీ_ ఈఁ ఈఁ-

సంపాదన: మాణిక్యేశ్వరశర్మ (చెన్నపురి)

## పత్తి

జాగ్రఫీ మేష్టారు: వెంకట్రావూ! పత్తి ఎక్కడెక్కడ దొరుకుతుందో చెప్పగలవా?

వెంకట్రావు:- అమెరికాలోను, బొంబాయి రాజధానిలోను, మా అమ్మమ్మ ఒత్తుల పెట్టెలోనూ దొరుకుతుందండి.

సంపాదన: పి. లక్ష్మణరావు (రాజోలు)

## వింత!

గురువు: శిష్యా! నూరు ఏళ్లక్రితం లేనిదీ, ఇప్పుడు వున్నదీ ఒక ముఖ్యమైనది ఏదో చెప్పగలవా?

శిష్యుడు:- చెప్పగలనండి .... నేనే నండి.

## తాకడం

తండ్రి: ఏమిరా సోమూ! పుస్తకాలు ఒక రోజైనా తాకవేమిరా?

సోము: అదేమిటి నాన్నారూ! రోజూ బడికి వెళ్లేటప్పుడల్లా తాకుతున్నాగా!

నీలం వైదేహి (చెన్నపురి)

## మతాబా!

తండ్రి: ఏమిరా సోమూ! మతాబా పుల్లలన్నీ ఇప్పుడే కాల్చేస్తున్నావేమిటిరా! దీపావళి నాటికి ఉంచుకోవూ?

సోము: నాన్నారూ! ఒక మతాబా పుల్ల యీ చీకట్లో ఎక్కడో పడిపోయింది నాన్నారూ! దాన్ని వెతకడానికి కాలుస్తున్నాను.

—యం. మాధవరావు (వైజాగ్)

## వ్యాకరణం

మేష్టారు: అచ్చున కచ్చుపరంబగు నపుడు దీర్ఘంబాదేశంబగును. రాముా! ఏదీ ఒక ఉదహారణ చెప్పు.

రాము: చెప్తున్నానండి. మేష్టారు చెయ్యి దవడకు పరంబగు నపుడు, కంటినుండి దీర్ఘంగా నీరు ఆదేశం బగును.

సంపాదన. కోలా మోహనరావు (ఏలూరు)

## ఎక్కడం

వైద్యుడు: (రోగితో) ఏమయ్యా పొద్దెక్కి వచ్చావు?

రోగి: పొద్దెక్కి రాలేదు, బండెక్కి రాలేదు. నడిచే వచ్చానండి.

## శలవు

మేష్టారు: వర్షంపడితే ఏమిట్రా లాభం శెట్టీ?

శెట్టి: ఒకరోజు శలవొస్తుందండి.

—సిద్దనాతి అప్పారావు (వైజాగ్)

## చెముడు

మొదటి చెవిటివాడు: ఏమిరోయ్! ఎక్కడికి? బజారు కేమిటి?

రెండో చెవిటివాడు: అబ్బె! అక్కడికి కాదురా! బజారి కెళుతున్నాను.

మొదటి చెముడు: ఓహో! అక్కడికా! బజారి కనుకున్నాను.

—గుం॥ నరసింహస్వామి (విజయనగరం)

## ఒక పేజవాబు

అనగా అనగా ఒక గొల్లవాడు మేకలు తోలుకొని వెళ్తున్నాడు. అచ్చటనే ఒక మామిడిచెట్టు పూచివుంది.

గొల్లవాడు మేకలను ఎందుకు తోలుకొని వెళ్తున్నాడు? మామిడిచెట్టు ఎందుకు పూచింది?

ఈ రెండు ప్రశ్నలకు జవాబు ఒకటే! ఏదీ చెప్పుకో బాలా!

కతారి సోమరాజు

(సామర్లకోట)

([illegible])


## CD లో BD

పైDగాడు ADరా VRగా! బాబుగారంD, CDలో కూర్చుని BD కాలుస్తున్నాడంD. బజారు కెళ్ళి GD పళ్లు తెమ్మంటే చీD లో కూర్చుని BD కాలుస్తున్నాడా! VDపని చెప్తానుండు! రాD వెధవని Dస్మిస్ చేస్తా.

రచన: హెచ్. సుమలతాదేవి

(విజయనగరం)

# ఢిల్లీ చలో




బాలా! ఈ ఇండియా బొమ్మలో మద్రాసునుండి ఢిల్లీవరకూ అనేకరోడ్లు వేశాను. మద్రాసులో బయలుదేరి, వెనక్కి తిరిగిరాకుండా, ఢిల్లీ చేరగలవా? ఢిల్లీవెళ్లి ఆంధ్రరాష్ట్రం సంపాదించు.

# ఉయ్యాల పాట

రచన : సింగరాచార్య

ఊగవే ఊగవే ఉయ్యాలా !
ఊగవే అమ్మాయి ఉయ్యాలా !
ఊపరా ఉయ్యాల అబ్బాయీ !
ఊపరా చెల్లాయి నబ్బాయీ !

మా ఇంటిలో ఒక్క
మంచి అమ్మాయుంది
ఉయ్యాల ఊపితే
ఊరుకుంటుంది

ఊగవే ఊగవే ఉయ్యాలా !
ఊగవే అమ్మాయి ఉయ్యాలా !

ఏడిచే అమ్మాయి
ఏడ్పుమానేదాక
హాయిమీద పులుసులో
పోపువేసేదాక

ఊపరా ఉయ్యాల అబ్బాయీ!
ఊపరా చెల్లాయి నబ్బాయి!

మావికొమ్మల్లాడి
మధువు కురిసేదాక
చివురు కాళులు మావి
చివురు తాకేదాక

ఊగవే ఊగవే ఉయ్యాలా !
ఊగవే అమ్మాయి ఉయ్యాలా !

కూరకెళ్లిన నాన్న
గారు వచ్చేదాక
కాసింతసేపు బడి
గంటకొట్టేదాక
ఊపరా ఉయ్యాల అబ్బాయీ !
ఊపరా చెల్లాయి నబ్బాయీ !
మా అబ్బి చదువుకొని
మంత్రి అవుతాడు
మాచిట్టి గొప్పింటి
కోడలవుతుంది
ఊపరా ఉయ్యాల అబ్బాయీ !
ఊపరా చెల్లాయి నబ్బాయీ !
ఊగవే ఊగవే ఉయ్యాలా !
ఊగవే అమ్మాయి! ఉయ్యాలా !


రీటా తల వెండ్రుకలను పెంచును




రీటా కుదుళ్ళకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెండ్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తల వెండ్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేలుకొరుకు, ఇంకను తలవెండ్రుకలకు సంబంధించిన సమస్తవ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరుకూడ నేటినుండి రీటా యే వాడుడు.

రీటా హిందూదేశమంతటా దొరకును. సీసా 15 అ.




RITA
HAIR TONIC




కానన్ ష్మిట్ కు

వేలూరి శివరామశాస్త్రి

అనుసరణం

# సింహము

ఒకానొక జమీందారు ఒక బానిసనుకొని వానిచేత అడ్డమయిన చాకిరీ చేయించుకొంటూ ఉండేవాడు. వానికి కడుపునిండా తినడానికిగాని, కంటినిండా నిద్ర పోవడానికిగాని తీరిక ఉండేదికాదు. "ఇక్కడనుండి ఎట్లా బైటపడతానురా భగవంతుడా" అని వాడెప్పుడూ దుఃఖపడుతూ ఉండేవాడు. ఇలా వుండగా ఆ జమీందారు ఒకనాడు ఏదోపనిమీద పొరుగూరు వెళ్లాడు. అప్పుడు ఆ బానిసవాడు "ఇదే సమయం" అని ఉడాయించాడు.

జమీందారు కొన్నాళ్లకు తిరిగీ తన పట్నం వచ్చాడు. బానిస వాడు పారిపోయినాడని విన్నాడు. అంతట ఆయన ఉగ్రుడై "వాడెక్కడున్నా సరే పట్టుకరండ"ని పదిమంది జవానులను పంపాడు.

జవానులు అడవులూ కొండలూ గాలించి ఎట్లాగయితేనేం వాణ్ణి పట్టుకొచ్చారు. జమీందారు చాలా ఆగ్రహంతో "వీడు చేసిన తప్పుపనికి వీణ్ణి సింహం నోట్లో పడవెయ్యడమే శిక్ష" అని ఆజ్ఞాపించాడు. వేటకాండ్లు అప్పుడే అడవిలో ఒక సింహాన్ని పట్టుకొని బోనులో పెట్టుకొచ్చారు. జవాన్లు ఈ బానిసవాణ్ణి తీసుకొనిపోయి ఆ బోనులోకి తోసి తలుపులు మూసివేశారు. ఈ సంబరం చూడడానికి జనం దానిచుట్టూ మూగారు.

గాండ్రు గాండ్రు మంటూ ఆ సింహం వానిముందుకు ఒక్క దూకు దూకింది. కాని వాని చేతులు నాకుతూ వానిచుట్టూ తిరగడం మొదలుపెట్టింది. బోను చుట్టూ మూగిన ప్రజ నివ్వెరపడి "ఏమిటీ విడ్డూరం! ఏమిటీ విడ్డూరం" అని అనుకుంటూ "నీకూ సింహానికీ ఏమిటీ నేస్తం? అని బానిసవానిని అడిగారు.

"నేను పారిపోయి ఒకగుహలో దాక్కున్నా! ఈ సింహం కుంటు కుంటూ గోండ్రు పెడుతూ నాదగ్గరకి వచ్చి పంజా చూపింది. ఒక పెద్దముల్లు నాకు కనిపించింది! నేను లాగిపారేసి దానిగాయానికి కట్టు కట్టా. క్రమంగా ఆగాయం మానుకుంటూ వచ్చింది. అది మొదలుకొని ఈ సింహం అదీ ఇదీ నాకు తెచ్చిపెడుతూ వుండేది! ఈ రీతిగా మేమిద్దరం ఆ గుహాలో బతుకుతున్నాం! వేగుల వాళ్లు నన్నూ, వేటకాళ్లు దాన్నీ మొన్న పట్టుకున్నారు! ఈ రెన్నాళ్లూ దానికి నేనూ నాకు అదీ కనిపించడంలేదు. ఈ నాడు నేను కనబడగానే దానికి సంతోషమై పోయినట్లుంది-అని ఆబానిసీడు చెప్పాడు.

చూడవచ్చిన వాళ్లందరూ ఆ అడవిజంతువుకున్న విశ్వాసాని కాశ్చర్యపడి — "దయకల ఈ బానిసవాడూ విశ్వాసంకల యీ సింహమూ బతికి ఉండవలసినదే" అని ఏకగ్రీవంగా ఘోషించారు. జమీందారుకుకూడా సంతోషపడి "వాణ్ణి వదిలిపెట్టండి" అని భటులకు చెప్పాడు. భటులు వాణ్ణి వదిలిపెట్టారు.

వాడా బోనులోనుంచి బయటికి వస్తూండగా ఆ సింహంకూడా వానితోపాటు కుక్కవలె బయటికి వచ్చేసింది. అది ఎవరికీ అపాయం చేయకుండా వాని వెంటే తిరుగుతూ ఉండిపోయింది! జమీందారు చాలా ఆశ్చర్యపడి ఆ సింహాన్నీ ఆ బానిసవానినీ బతికినంతవరకూ పోషించాడు.

అక్కడలో సింగ మరయు మిత్రమును
అక్కరణిని విధి యరయును మమును

# గుర్రపు పాము

ఎవరేమి మాటలు చెప్పుకొన్నా కామయ్యకు కావాలి. కామయ్య గోడచాటునా తలుపు

చాటునా దాగి ఎవరేమి చెప్పుకుంటున్నా చెవులు కోసుకుంటాడు. ఎవరి ఉత్తరాలయినాసరే చింపి చూస్తాడు. తలిదండ్రులు ఇలాంటి కుర్రవాణ్ణి చూచి—"ఒరే నాయనా! అలా చేయకూడద"ని ఎన్నోసార్లు చెప్పారు. చివాట్లు పెట్టారు. కాని లాభం లేక పోయింది.

ఒకనాటిరాత్రి ఒక పెద్దమనిషి కామయ్య తండ్రి దగ్గిరికివచ్చి—"అయ్యా! నేనొక రహస్యం మీతో మాటలాడవలసి వచ్చాను" అని చెప్పాడు. "తోటలోఉన్న ఇంటికిపోయి అక్కడ కూచుని మాటలాడదాం" అని కామయ్య తండ్రి ఆ పెద్దమనిషిని తోటలోకి తీసుకుపోయాడు. వారిద్దరూ ఇంటి లోపలికివెళ్లి తలుపులు బిడాయించుకుని మాట్లాడుకుంటున్నారు.

కామయ్య వారికి తెలియకుండా వారివెనకాలనేవెళ్లి తలుపు బొక్కలో చెవిపెట్టి ఆలకిస్తున్నాడు. కొంతసేపటికి చెవిలో ఈకపెట్టి తిప్పినట్లయింది. కామయ్య ఇక ఆగలేకపోయి బిగ్గరగా అరిచాడు. వానితల గిరగిరా తిరిగిపోయినట్లయింది. లోపలఉన్న తండ్రికి భయం కలిగింది. అంతట అతడు ఆ ప్రసంగం ఆపి ఆ పెద్దమనిషితో సహా గబగబావచ్చి తలుపు తీసి కామయ్య అవస్థచూచి వైద్యుణ్ణి పిలిపించాడు. వైద్యుడు వేడినీళ్లు చెవిలో పిచికారీ చేశాడు. గుర్రపు చెవిలో పాము మనిషి చెవిలోంచి ఊడిపడింది.

అప్పుడు వాని తండ్రి—ఒరే కామిగా చూచావా నీకు అక్కర్లేని మాటలు వినడానికిపోయి దానికి తగిన శాస్తి నీవే తెచ్చుకొన్నావ్! దొంగతనంగా ఇతరుల మాటలు వినే నీ వంటివాళ్ల చెవులలోకాక హృదయాలలోకి కూడా ఇంతకంటె ఎక్కువ భయంకరాలయిన పాములు ఇదివరకే ప్రవేశించిఉన్నై. ఇహనీవు గుణపాఠం నేర్చుకుంటావని అనుకుంటా! ఆ పాములు ఏవని అనుకుంటావేమో విను—అనుమానం, పగ, ఈసు, ప్రతీదీ నా విషయమే అని అనుకోడం: ఇవే ఆ పాములు!

కల్పించుకొని యన్ని కనువారి కెందు
కలుగు నెల్లపుడును గష్టాల పొందు.

# రొట్టె

కరవురోజులలో తన డబ్బంతా పేదల కుపయోగం చేస్తున్న ఒక ధనికుడు పట్నంలోఉన్న పిల్లల నందరనూ రావించి—"చూడండి! ఆ బుట్టలలోఉన్న రొట్టెలు ఒకొక్కళ్లూ ఒకొక్కటి చొప్పున పట్టుకపొండి. దేముడి దయచే మంచి కాలం వచ్చిందాకా మీరు సరిగ్గా ఈ గంట కిక్కడికివచ్చి మీరొట్టె మీరు తీసుకొని పోతూవుండండి" అని చెప్పాడు.

"నాకు పెద్ద రొట్టె కావాల"ని పిల్లలందరూ బుట్టల కెగబడి తలాఒకరొట్టె తీసుకుని తమకు ఇలాపెట్టిన మహానుభావునకు దణ్ణమయినా పెట్టకుండా పరారయిపోయారు.

ఈ గుంపులో జొరబడకుండా బాల అనేపిల్ల ఒకతె ఎడంగా నిలబడిఉంది. ఆ అమ్మాయి పరికిణీ చూస్తే చాలు దాని పేదతనం తెలుస్తుంది. కాని ఆ పరికిణీకి చిరుగులున్నా అది పరిశుభ్రంగా ఉంది. ఆ పిల్ల అప్పుడు మెల్లమెల్లగా బుట్టదగ్గరకుపోయి చూచింది. అందులో ఒక చిన్న రొట్టె మిగిలితే దాన్ని తీసుకొని ఆ ధనికుని ముందు మోకరించి మొక్కి వినయంగా వెళ్లిపోయింది.

మరురోజున కూడా పిల్లలందరూ నిన్నటివలెనే బుట్టల కెగబడి విచ్చలవిడిగా లాక్కుంటూ పారిపోయారు. బాల నిన్నటిలాగానే అందర వెనుకా తనకు మిగిలిన చిన్న రొట్టె తీసుకుని ఆ ధనికునికి మొక్కి వెళిపోయింది. ఇంట్లో తల్లికి జబ్బుగాఉంది. రొట్టె తీసుకుని కత్తిపెట్టి కోసేసరికి అందులోంచి రూపాయలు రాలెయ్! అదిచూచి ఆ తల్లి విస్తుపోయి—"ఈ రూపాయలు మన అన్నదాతకు ఇచ్చేసిరా! ఏదో పొరపాటున ఈ రూపాయలు ఇందులో పడి ఉంటై" అని చెప్పింది.

బాల వెంటనే రూపాయలు తీసుకొని వెళ్లింది. "ఇవి పొరపాటున ఈ రొట్టెలో పడలేదమ్మా! నేను నీకు బహుమతి చెయ్యాలనే ఇందులో పెట్టించాను తల్లీ! నీవీ వినయం మొదలయిన మంచిగుణాలు మరచి

పోకమ్మా! పెద్దరొట్టెలు కావాలని తగవులాడకుండా వచ్చిన చిన్నరొట్టెతోనే తృప్తిపడితే భగవంతునిదయ మనవెంట మన యింటికి వస్తుందితల్లీ" అని ఆ దయాళుడైన ధనికుడన్నాడు.

దొరికిన దానితో, దృప్తిని జెందు—
వానిపై భగవత్ కృపావృష్టి చిందు.

•

# అన్నము — —నీరు

కాటకపు రోజులలో పానయ్య అనే కుర్రవాడు అడవులూ కొండలూదాటి ఒక ఊళ్లోకివచ్చి ఒక పెద్ద భవంతి ముందు నిలబడ్డాడు. ఆ లోగిలి పెద్దకాపుది. పెద్దకాపు కొడుకు జాలయ్య గుమ్మంలో కూచుని అన్నం తింటున్నాడు.

"అయ్యా! నే నన్నం తిని మూనాళ్లయింది. నాకివ్వాళ తమరు అన్నం పెట్టించాలి" అని పానయ్య అడిగాడు.


"ఛా! ఆతలికిపో! ఇదేమయినా సత్తరు వనుకున్నావా యేమిటి?" అని జాలయ్య గదిమాడు.


ఆ మరుసటి యేడు జాలయ్య మేక ఒకటి తప్పించుకోపోయింది. దానిని వెతకడానికి జాలయ్య బయలుదేరాడు. దొడ్లూ పొలాలూ చూచాడు. అడవిలో వెతికాడు. చివరికి మండు టెండలో కొండమీద వెతుకుతుండంగా, జాలయ్యకు దప్పిఅయింది. నాలుక ఎండిపోయింది. ఎక్కడా నీరు కనబడలేదు. పచ్చాకులు నమిలాడు, నమిలిన కొద్దీ దప్పిక ఎక్కువ అయింది. నాలుక పీక్కోపోయింది. అతడు మంచీనీళ్లెక్కడ దొరకుతాయా అని తిరుగాడుతూ ఉండంగా మేకల మేపుకుంటూ ఒక చెట్టుకింద పానయ్య కూచుని ఉన్నాడు. వాని పక్క తాబేటి కాయఉంది. అది చూడంగానే జాలయ్యప్రాణం లేచివచ్చింది. "కాసిని నీళ్లు పొయ్యరా" అని అన్నాడు.

"ఛాఅవతలికిపో! ఇదేమయినా చలివేంద్ర మనుకున్నావా యేమిటి?" అని పానయ్య అన్నాడు.

# బాలలు వేసిన బొమ్మలు

"మానవుడు" అంటే మనిషి అన్నమాట. ఇదుగో ఈ బొమ్మ చూడు. మా-న-వు-డు-అన్న అక్షరాలతో మనిషితల బొమ్మ.





అలాగే యీ బాతు బొమ్మ కూడాను. బా-తు అక్షరాలతో బాతు బొమ్మ తయారయింది.

రచన: పిండి మాధవరావు (వాల్తేరు)

---

"ఒరేఒరే చస్తున్నారా బాబూ! వెనుక నేనన్నమాట నాకిప్పుడు గుర్తొచ్చింది. బుద్ధిగడ్డితిని అన్నానాయనా! క్షమించు" అని జాలయ్య కింద కూలబడ్డాడు.

పానయ్య తాబేటికాయ జాలయ్యకిచ్చి "మంచినీళ్లు పొయ్యనంత కటికగుండెకాదు నాది. నీ తప్పు నీకు తెలపడానికే అలా అన్నాను. తాగు బాబూ తాగు!" అని సవినయంగా ఇలా అన్నాడు.

బ్రక్కవారల వంత పాయంగబుచ్చు!
నిప్పుచ్చరం బెట్టా నీరురావచ్చు



# పొడుపుకథలు

1

ఉతికినప్పుడు పూచు పువ్వేది భువిలోన?
పువ్వుగాని పువ్వు ఏది చెప్పు?
అక్కరములు మూడు, మూడింటితోడను
వెలయుచుండు చెపుడు బాలలార!

2

పాలను విడదీయు పక్షేది భువిలోన?
ఒంటికంటితోడ జూచునేది?
కర్ణము నేత్రము నొకటైన యదియేది?
శీఘ్రముగ దెల్పుడీ బాలలార?

3

చిలుక కాదుగాని రెక్కలు గలిగుండు
చిలుక వలెనె గింజలెల్ల మ్రింగు!
చిలుక, చెట్టుమీద కాపురముండదు
దీనికాపురంబు పురులుసుమ్ము!

4

సంతకెళ్లుటకు సాయంబు లేరని
మంచమెక్కి కూరుచుండె నొకడు
పెద్దవారువచ్చి మంచము క్రిందటి
వానితోడు నిచ్చి పంప వెడలె

6

ఆకాశమున తిరుగు సోమసూర్యులుకారు
రెండు రెక్కలుండు పక్షికాదు,
ధూమముతోనుండు కాని మేఘముకాదు
జనులుండ్రుగాని పట్టణముకాదు

రచన: నేదునూరి సూర్యనారాయణ, నరహరిశెట్టి, లక్ష్మణరావు. నిడదవోలు.

# మంచి మార్కులు!!!

తండ్రి : ఏమండీ మేష్టారుగారూ! మా అబ్బాయి రోజూ ఎంతో శ్రద్ధగా పాఠాలు చదువుతాడు. పరీక్షలో అన్ని ప్రశ్నలూ బాగా రాశాడట. కాని ఇదేమిటీ ఇంత తక్కువ మార్కులు ఇచ్చారు?

మేష్టారు : నేనేంచేసేదండీ? అది మీ అబ్బాయి రాత!

తండ్రి : అదేమిటండీ! మా అబ్బాయి బాగానే రాస్తాడే?

మేష్టారు : ఇదుగో చూడండి మీ అబ్బాయి ఆన్సరు కాగితాలు, చేవ్రాత ఎలాగుందో!

తండ్రి : అవునండీ - సిరా ముద్దలు ముద్దలుగాను అక్షరాలు కోడిబరికినట్లుగాను అసహ్యంగా వున్నాయి.

మేష్టారు : చవకరకం సిరాలు వాడితే అక్షరాలు ఇలాగే ఏడుస్తాయండీ!




తండ్రి : అయితే మంచి సిరా ఏది?

మేష్టారు : జాబ్‌కో ఫౌంట్ ఇంక్‌తో రాస్తే ముత్యాల్లాంటి అక్షరాలు వస్తాయి. అది వాడిచూడండి.

తండ్రి : చిత్తం.

## జయభారతం కంపెనీ

మదరాసు — బెంగళూరు — ఎర్నాకుళం

# పెళ్లి భోజనం

★

కమలమ్మ:—ఏమండీ. పెళ్లివారింటికి భోజనానికి వెళ్లినట్టున్నారు. వంట ఏంచేశారు!

సీతమ్మ:—మూడు కూరలు, మూడు పచ్చళ్లు, రెండు తీపి పిండివంటలూ, రెండు కారపు పిండివంటలూ చేయించారు. కాని, ఒక్కకూరా రుచిగా లేదు. ఒక్కపచ్చడీ నోటికి హితవుగా లేదు.

కమలమ్మ:—అమ్మో! అదేమి?

సీతమ్మ:—రోజుకు నూరు రూపాయలిచ్చి వంటవాళ్లని పెట్టారట. వాళ్లు పల్లెటూరి వాళ్లు. అంచేత, కూరలలోను పచ్చళ్లలోను మంచి ఇంగువ వెయ్యలేదు. వంట రుచికి రాలేదు.

కమలమ్మ:—మంచి ఇంగువ అంటే ఏది?

సీతమ్మ:—తిలక్‌మార్కు ఇంగువ. మాయింట్లో ఎప్పుడూ అదే ఉపయోగిస్తాము.

కమలమ్మ:—అది ఎక్కడ దొరుకుతుంది?

సీతమ్మ:—తిలక్ మార్కు ఇంగువ అన్ని షాపులలోను దొరుకుతుంది. లేదా,

**గోపాల్‌జీ చాంప్‌సీ అండు కో.,** 30 గోవిందప్పనాయక్ వీధి, జి.టి., మదరాసు వారివద్ద దొరుకుతుంది.

## పిల్లల విపరీతచర్యలు — చేష్ట

బాలలూ!

ఇది మీ తలితండ్రులు చదవాలి. వారికి చూపించండి, సంగతేమిటంటే-కొందరు పిల్లల తెలివి తేటలు, ప్రవర్తన మామూలుగా ఈడుకు తగినట్లు ఉండదు. కొన్ని మానసిక కారణాలవలన వారినడవడిక అసాధారణముగాను, వింతగాను వుంటుంది. అటువంటి పిల్లలను పెంచడంలో ఎన్నో సమస్యలు, సందేహాలు వస్తూవుంటాయి. అలాంటి సందేహాలువుంటే అవిమాకు వ్రాయండి. మీకు ఉచితమైన సలహా ఇవ్వబడుతుంది.



సలహాలు కావలసినవారు


"అక్కయ్య"

మనోశాస్త్రవేత్త, "బాల" ఆఫీసు మదరాసు 4

అని వ్రాయండి. సలహాలు ప్రతినెలా "బాల"లో వేస్తాము.

---


3 సం॥ గ్యారంటీ



# మేలురకపు చేతిగడియారములు

నవీనరకములు

## వెస్టెండ్ & ఫావ్రేలూబా

రిస్టువాచీలు

రూ 140 మొదలు రూ 150 వరకు ఖరీదులతో గలవు.

ఇతర రకములు

R. G. రెక్టాంగులర్ & కర్వెక్సు పురుషులకు—రూ 125

R. G. రెక్టాంగులర్ & టోనో స్త్రీలకు—రూ 125

R. G. (వెనుకవైపు సీలు)...రూ 85 మొదలు గలవు.

అన్ని వాచీలు 15 జ్యూయల్సు గలవి.

వాచి రిపేరు మా ప్రత్యేకత. ఒకసారి చూచిన మీకే తెలియును

## రిజ్వాన్ అండ్ బ్రదర్సు,

217, చైనాబజారు రోడ్డు, జి. టి. మద్రాసు.

ప్రొప్రయిటర్:

ఫజులుల్లా

# తాతయ్య కోతలు

రచన : 'శరత్'

[బాలా! తాతయ్య అప్పుడప్పుడు వస్తూవుంటాడు కోతలు కొయ్యడానికి. అయితే తాతయ్యవట్టి కోతల రాయుడు కాడు సుమా! ఆ కోతలలో అర్థం వుంటుంది. అది మఱచిపోకు.]

ఇప్పుడంటే ముసిలిదైపోయింది గాని భూదేవి అప్పుడెలా వుండే దనుకున్నావు? నిగ నిగలాడుతూ మెఱిసి పోతూవుండేది. అప్పుడు ప్రజలంతా బలంగా వుండేవారు.

ఆ కాలంలో ఒక రైతుకి ఒక పెద్ద పట్టణంమీద కోపం వచ్చిందట. అప్పుడేంచేశాడో తెలుసా? నాగలిని బుజంమీద వేసుకువెళ్ళి ఆ పట్టణాన్నంతనీ ఒక్క వూపులో పెల్లగించి వేశాట్ట. ఇంకొకడికి సముద్రం గట్టుని వుండగా దాహం వేసిందట. ఎక్కడా మంచినీళ్లు దొరికాయి కావుట. ఆ వొడ్డునే మోకాళ్ళ మీద తలపెట్టుకుని దిగులుగా కూర్చున్నాట్ట. కొంతసేపు సముద్రానికి అతన్ని చూస్తే నవ్వొచ్చి పకాల్న నవ్విందట. దిగులుగా కూర్చున్న ఆ ఆసామికి కోపం వొచ్చిందిట. సముద్రానికింత పొగరా అనుకున్నాట్ట. ఒక మాటు బుద్ధి చెప్పాలని కూడా తోచిందిట అతనికి. అసలే దాహంతో వున్నాడేమో? ఒక్క గుక్కలో సముద్రంలో నీళ్ళన్నీ పీల్చి పారేశాట్ట.

ఆయనే యింకో మాటేం చేశాట్ట—ఒక కొండ దగ్గరకి వెళ్ళాట్ట. కొండ చాలాబింకంగా ఠీవిగా నిలబడి వుందిట. కొండకింత మిట్టిపాటా? అనుకున్నాట్ట. వెంటనే కోపమొచ్చి ఒక్క తొక్కుతొక్కి అణగగొట్టేశాట్ట. ఆకొండ పాపం అప్పటినుంచి యిప్పటిదాకా అలా గే పడి వుందిట!

ఒకాయనకి పదహారు వందల

మంది పెళ్ళాలుండేవారట. వాళ్ళందరితోటీ ఎప్పుడూ ఆనందంగా కాలంగడుపుతూ వుండేవాట్ట ఆయన. ఆయన అప్పుడప్పుడు అంటూ వుండేవాడట. తను దేవుడుకంటే గొప్పవాణ్ణని. దేవుడా సంగతి విన్నాట్ట. వినగానే దేవుడికి చాలా కోపమొచ్చిందిట. ఆసంగతి ఈయనకి తెలిసి దేవుణ్ణి యుద్ధానికి రమ్మన్నాట. సరేనని దేవుడు సమయం కనిపెట్టి నదివొడ్డుకి ఆయన భార్యలందటితోటీకలసి షికారుకి వెళ్ళినప్పుడు పైనించి రాళ్ళు కురిపించడం మొదలు పెట్టాడు. అప్పుడీయన ఏంచేశాడో తెలుసా? ఆ పక్కనున్న ఒక కొండని ఊడపీకి చిటికెన వేలుమీద గొడుగుగా పట్టుకుని తన భార్యల్నందర్నీ దాని కింద నించోపెట్టి రక్షించాట్ట. దేవుడు కేమీతోచక కిందికి దిగివచ్చి ఆయనకాళ్ళు పట్టుకున్నాట్ట.

ఆడవాళ్ళూ పిల్లలూకూడా అప్పుడు చాలా బలవంతులుగా వుండేవారట. ఒకావిడ సూర్యుణ్ణి చూస్తే తన మొగుడు చచ్చిపోతాడని భయపడి సూర్యుడుపైకి రాకుండా వుండేలాగ తూర్పు కొండచాటుని పగ్గాలతో అతణ్ణి కట్టిపెట్టి వుంచిందిట కొంతకాలం వఱకూ.

ఒకావిడ రెండు నెల్లపిల్లాణ్ణి చంకనెత్తుకునివస్తోందిట ఒకకొండదారిలోంచి. ఆదారి చాలా యిరుకుగా వుందిట. ఇంతలో ఒక పెద్దపులి ఎదురుగా వొచ్చిందిట. తల్లి కంగారుపడి తప్పుకోవడంలో చంకలో వున్న పిల్లాడు కొండమీద పడిపొయ్యాట్ట. అప్పుడేమయిందో తెలుసా? పెద్ద చప్పుడయింది. పెద్దపులి హడలిపోయి వెనక్కి తిరిగి పారిపోయింది. కొండంతా పిల్లాడు పడ్డంతోనే పిండి అయిపోయింది. చూశావా ఆపిల్లాడిబలం?

అప్పటివాళ్ళంతా చాలా బలంగా వుండేవారు. ఇప్పటివాళ్ళో? మొన్నను మనరామం చూశావా? అన్నంతినిలేస్తూ మెతుకుమీద కాలుపడి జారి క్రిందపడి దెబ్బతగుల్చుకున్నాడు- అంటూతాతయ్య చెపుతూవుంటే మనమడు "అవును తాతయ్యా. వాళ్ళమ్మ చింతపండుడికించి కట్టుకట్టిందట అని ఒక్కమాటు నవ్వాడు.

# బాలసంఘాలు

**రాజమండ్రి: శ్రీ కరుణేశ్వరీ బాల నాట్యమండలి:**

దసరా ఉత్సవాలలో "వీరాభిమన్య" బొబ్బిలియుద్ధం, పాండవోద్యోగము నాటకములు బాగా ప్రదర్శించిరి. బహుమతులు ఇవ్వబడెను.

**నల్లపురెడ్డి అశోక బాలసంఘు:**

నవంబరు 21 తేదీని స్థాపించబడింది. 20 మంది సభ్యులు. తెలికి పాపన్న గారు అధ్యక్షులు కె. లక్ష్మీనారాయణ రెడ్డి గారు కార్యదర్శి. బాలపత్రికలు తెప్పించుటకు తీర్మానింపబడెను.

**నెహ్రూ బాలసంఘం చెన్నపురి:**

చెన్నపురి చాకలిపేటలో 16-11-47 దినమున ఈ సంఘం సమావేశం అయింది. పి. కందస్వామి, C. రామచంద్రుడుగారు కార్యదర్శులు. నాగుల చవితికి గమ్మత్తు పాటలు భాస్కరుడు గారు పాడారు, హరిశ్చంద్ర నాటకం ఆడినారు.

**దుప్పూరు బాలసంఘము:**

ఈ సంఘము శ్రీ చాగలకొండ సత్యనారాయణరావుగారి అధ్యక్షతను నవంబరు 15 తేదీని సమావేశమై, రేడియోపిల్లల ప్రోగ్రాంలు వినుటకు పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ మస్తాను రెడ్డిగారినికోరి సమ్మతిని బడసిరి. ప్రతివారం ప్రోగ్రాం వినుటకు నిశ్చయించిరి.

**రాజమండ్రీ కాంగ్రెస్ బాల సంఘం:**

ఈ సంఘం దీపావళి, నెహ్రూగారి జన్మదినోత్సవం బాగాజరిపారు. "బాలమిత్ర" అనే వ్రాతపత్రికను దొంతంశెట్టి వీరభద్రరావు, మట్టా ఏడుకొండల రావుగార్లు నడుపుతున్నారు.

**శ్రీకాకుళం హింద్ బాలసంఘం:**

ప్రతినెలా 'బాల' మొదలయిన పత్రికలు చదువుతూ, "పూలమాల" అనే పిల్లల వ్రాతపత్రికనుకూడా నడుపుతున్నారు. సంక్రాంతికి ఆటపోటీలు జరుపబడును.

**ముత్తుపల్లి అగ్రహారము బాలసంఘం:**

నవంబరు 11,12 తేదీలలో దీపావళీ మహోత్సవం, శ్రీ పంచాంగం వెంకచార్య భాగవతార్ గారు అధ్యక్షతను సభజరిగింది. "పాపాయి" పత్రిక చదువబడెను. "కంసవధ" నాటిక, హాస్యప్రదర్శనము మొదలగునవి జరిగెను. పంచరత్నములు చదువబడెను.

**త్యాగరాయశెట్టి హైందవోన్నత పాఠశాల ఆంధ్రవిద్యార్థి సంఘం:**

రాజగోపాలు, పి. దీనదయాళు, మయూరనాథన్ చెంగల్వరాయుడు, రామకృష్ణయ్యగార్లచే స్థాపించబడింది. ఈ సంఘమునకు జయమగుగాక.

# ఎంత వెతికినా లేదు!

మా సుబ్బులు డిక్షనరీ తెగ వెతికేస్తున్నాడు. తెగ ఆలోచిం చేస్తున్నాడు. ఏమిటో?

"ఏమిట్రా అది? తెగవెతి కేస్తున్నావ్? ఏమన్నా చెప్పే రేమిట్రా, మీ పంతులుగారు? అని అడిగానునేను.

అబ్బే ఏమీలేదురా. నాపేరు ఎక్కడుందో చూచుకొంటు న్నాను. ఇందులో ఎక్కడా కన పడ్డము లేదేమిట్రా అన్నయ్యా!" అన్నాడు వాడు.

"ఏడిశావ్! నీ మొఖం! డిక్షనరీలో నీ పేరేమిట్రా? ఎవ రన్నా నవ్వుతారు. డిక్షనరీలో పేర్లెందుకుంటాయి?" అన్నాను.

అప్పుడు వాడు "చాల్లే! పేర్లుండకపోవడ మేమిటి? మా మేష్టారిపేరు, నా స్నేహితుడిపేరు నేచూస్తేనే" అన్నాడు.

'ఇదేమిట్రా?' అని కొంచెంసే పాలోచించి, "సరే అయితే, వాళ్ళ పేర్లేమిటి?" అని నేను అడి గాను.

"మా మేష్టారిపేరు లక్ష్మీపతి, మా స్నేహితుడిపేరు లక్ష్మీ నారాయణ" అని చెప్పేడు.

అప్పుడు నేను, ఓరి వెఱ్ఱి వాడా! లక్ష్మీపతి లక్ష్మీనారా యణ దేవుడుపేర్లు. వాటికి విష్ణు వని అర్థముందిరా! అంచేత అవి డిక్షనరీలో ఉన్నాయి. అంతేకాని, సుబ్బులు, పుల్లయ్యా ఎల్లయ్యా ఉండవురా" అని చెప్పేను.

రచన: గుర్రల లక్ష్మీప్రసాద్
(రాజమహేంద్రవరం)

---

## "బాల" చందా వివరాలు


సంవత్సరం చందా రూ 5_ (ప్రత్యేక సంచికలతోసహా)

విడి పత్రిక ఆరు అణాలు మాత్రమే!

సంక్రాంతి సంచిక రూ 1. చందాదారులకు ఉచితము.

వివరములకు: మేనేజరు, 'బాల', లజ్ కార్నర్, మదరాసు 4

# నేస్తాలు



“బాల” నేస్తాలు చాలామంది వుత్తరాలు రాసుకోవడం చాలా మంచిసూచన. కాని, కొందరు నేస్తాలు, కార్డుకి బిళ్లలు అంటించకుండానే నేస్తాలకు వుత్తరాలు రాస్తున్నారట! ఒక బెజవాడ బాలుడు, సామర్లకోటలోని నేస్తానికి కార్డురాసి, బిళ్ల అంటించ లేదు. ఇది మంచిపనికాదు.

వి. రామకృష్ణశర్మ, IV ఫారం, కమిటీ హైస్కూలు, నందికొట్కూరు, (కర్నూలుజిల్లా) బొమ్మలురాసే నేస్తాలు కావాలి.

వీ. కనకయ్య. c/o వీరగంటి సుబ్బమ్మ గారు, తాటికొండ (గుంటూరుజిల్లా). హిందీవచ్చిన నేస్తాలు కావాలి. హిందీ లోనే వుత్తరాలు రాయాలి.

T.N.L. నరసింహారావు (తాడికొండ): పై ఎడ్రసుకిరాయి.

జోషీ యువజన సంఘం, మెయిన్ రోడ్డు, సాలూరు, వారికికూడా హిందీ తెలిసిన నేస్తాలు కావాలి.

చిట్రా సూర్యనారాయణమూర్తి c/o చిట్రా సుబ్బారావు, దంగేరు, ద్రాక్షారామ పోష్టు: హిందీ నేస్తాలు కావాలి. పైవారికి రాయొచ్చు.

కుప్పిలి లలితకుమారి పట్నాయక్ (14) c/o K. అప్పారావుగారు, కస్పా, చికాకోలు: కుట్టుపని, కథలురాయడం వచ్చిన నేస్తం కావాలి.

శ్రీపాద రత్నమాల (12) c/o శ్రీపాద వెంకటరత్నం, ఇంటర్మిడియేట్ ఆర్ట్సు కాలేజి, రాజమండ్రి; చల్లా సత్యవాణి, c/o చల్లా సుబ్బారాయుడుగారు, భీమలాపురం, వయా పాలకొల్లు; ఇప్పిలి విజయలక్ష్మి c/o ఇప్పిలిలక్ష్మినారాయణ శ్రీకాకుళం; బి. అర్. కృష్ణారావు c/o బి. గోదావరిరావు టీచరు, వెలుటూరివారి వీధి (విజయనగరం); దరిశి శారదాంబc/o దరిశి రంగయ్యగారు, సబ్జడ్జి, బళ్లారి; కుప్పిలి రాజేశ్వరమ్మ c/o పక్కి ప్రకాశరావుగారు, అల్లిపురం వాల్తేరు—వీళ్లకు సంగీతం, పాటలూ, లలితకళలూ అంటే ఇష్టం, వీరికి అవివచ్చిన నేస్తాలు కావాలి.

మాడుగుల ధనంజయం, టెక్కలి (వైజాగ్ జిల్లా): బొమ్మలు, ఫోటోలు సరదాగల నేస్తాలు కావాలి. మదనపల్లి నేస్తం, వి. రామస్వామి! నువ్వురాయ కూడదూ?

కంఠమహంతి కామేశ్వరరావుపట్నాయక్, IV ఫారం “ఇ”, M.H.

స్కూలు విజయనగరం: పైనపెక్కలి నేస్తంకిరాయి.

నాళం సుందరరావు c/o నాళం కామేశ్వరరావు, కాకినాడ: తపాలా బిళ్లలు ప్రోగుచేసే నేస్తాలు కావాలి.

జి. వి. మాధవరావు, 3 వ ఫారం 'బి' బి. యం. స్కూలు, తాడేపల్లిగూడెం: చక్కనికథలు, చిక్కు ప్రశ్నలు రాసే నేస్తం కావాలి.

యం. పరబ్రంహమూర్తి c/o యం. ఉపేంద్రశర్మ గారు, 3 లైను, 13 క్రాసు రోడ్డు, బ్రాడీపేట, గుంటూరు: పైతాడేపల్లి నేస్తానికిరాయి.

జిల్లెళ్ల వెంకటగోపాల రామోజీ భానో c/o రామారావుగారు, జమీందారుహౌసు, పేరూరు; (తూర్పుగోదావరి జిల్లా) పువ్వులతోటలు, మొక్కలుసరదాగల నేస్తం కావాలి.

సయ్యద్ బాషా, ఇ. యస్. యల్. సి; యు. యల్. సి. యం. హైస్కూల్; ధవళేశ్వరం: కుదురుగా, గుండ్రని అక్షరములు వ్రాయగలిగే నేస్తాలు కావాలి.


రాగిరి అప్పలరాజు, M. రంగనాథము, పక్కి శ్రీహరనాథ కృష్ణవరప్రశాద్ (విశాఖపట్నం): మీరు నవంబరు బాలలోని పురిటి సంజీవిరావు లేదా అక్టోబరు బాలలోని కె. వెంకటరమణకు రాయండి.

అరసాడ సత్యవతమ్మ c/o కుప్పిలి ఆదినారాయణగారు, శ్రీరామాపురం, అల్లిపురం, వాల్తేరు: మంచిముగ్గులు వేసే నేస్తాలు కావాలి.

వంటెద్దు గౌరీబాయి c/o మాదేటి సూర్యప్రకాశం & సన్సు, రాజమండ్రి; చెల్లీ! నువ్వు టి. లలితా రాజ్యలక్ష్మి (బెజవాడ)కు రాయి. ఎడ్రసు నవంబరు సంచికలోనే వుంది.

ఆకుల నరసింహారావు c/o ఎ. డి. లింగేశ్వరరావు, గాంధీనగర్, తాడేపల్లి పోస్టు (గుంటూరు జిల్లా) తమ్ముడూ! కావలసిన నేస్తాలు నవంబరుసంచికలోనే వున్నారు. వెతుక్కో.

మందపాకల జానకీరాణి, c/o దుల్ల పట్టాభిరామయ్యగారు, కొజ్జిలిపేట, బందరు: "చెన్నపట్నంలో డాన్సు బందరులో హరికథ నేర్చుకున్నాను"-డాన్సు హరికథలు వచ్చిన నేస్తాలే కావాలి.



# బాలవినోద పజిల్

ఆదేమి చిత్రమోగాని, యీ సారి కూడా ఒక్కరైనా సరియైన చదరం పంపలేదు! బహుశః పజిలన్నయ్య చాలా కఠినంగా వున్నాడనొచ్చు. ఇదుగో యీ దిగువున సరియైన సమాధానం చదరం వేశాం. మీరు పంపినదానికి సరి చూచుకోండి. చాలామంది "ఓపు", "క్రొమ్మ" ఈ రెండుచోట్ల తప్పు చేశారు.

ఈ నెల ఇంకో కొత్తపజిల్-యీ సారి :చాలా తేలికగా ఇవ్వబడింది. చదరం పూర్తిచేసి వెంటనే పంపండి. కార్డుకి చదరం అంటించకూడదు. కవరులో బుక్ పోస్టులో పంపవచ్చును.

పజిల్ 5 సరియైన చదరం

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 ద | 2 స | 3 రా | ■ | 4 ఓ | 5 పు |
| 6 శ | ర | ము | ■ | ■ | రు |
| ము | దా | ■ | 7 ము | లు | గు |
| ■ | ■ | 8 సి | గ్గు | ■ | ■ |
| 9 క్రొ | 10 మ్మ | ■ | లు | ■ | 11 రో |
| ■ | 12 అ | త్త | ■ | 13 ఊ | లు |

♦ మీరు 'బాల' లోని చదరాన్నే కత్తిరించి పంపాలి.

♦ మీ పేరు, పూర్తి యడ్రసు చదరం పక్కని రాయాలి.

♦ చదరాలు 25 తేదీలోపుగా మాకు చేరాలి.

# దాగుడు బాలలు

పిల్లలూ!

వచ్చే నెలనుండి మన 'బాల' లో ఎందరో దాగుడు బాలలుంటారు. ఆ బాలల పేర్లూ, ఎడ్రసులు ఏమీ వుండవు. ఆ దాగుడు బాలలు తన ఫోటో ఏదో, ఎక్కడ ఏ పేజీలోవుందో పోల్చుకొని తన పేరు, పూర్తి యడ్రసుతో వివరంగా మాకు జాబురాస్తే ప్రతిదాగుడు బాలకు ఒక సంవత్సరం వరకు "బాల" పత్రికను బహుమానంగా పంపుతాము.

# కావలెను

మీ ఫోటోలు కావలెను. దాగుడు బాలలలో వేయుటకు కావలెను. చక్కని ఫోటోలు పంపండి. ఫోటోలు తిరిగి పంపబడవు. ఫోటోలు వేయుటకు డబ్బు పంపనక్కరలేదు.

వివరములకు:

"ఫోటోలన్నయ్య"


"బాల" ఆఫీసు

1, లజ్ కార్నర్,

మద్రాసు 4

# బాలవినోదపజిల్

## పజిల్ నెం 6 చదరం




### అడ్డం వరుస

1. ఇదినీకు అవసరం
2. ఇదిలేని దీపావళి వుంటుందా?
5. ఇందులో చల్లదనం వుంది
8. ఆడపిల్లలకు ఇది ఇష్టం
10. ఇవి తినకు!
11. తెనుగు ఇది మరిచిపోకు!
12. ఇది తీస్తే ప్రాణం పోతుంది.

### నిలువు వరుస

1. ఈబట్టలు కట్టవద్దని గాంధి తాత చెప్పారు.
3. నల్లగావున్నా నిగనిగలాడుతూ వుంటుంది.
4. బాగా చదువుతే పైదానికి వెళ్తావు
6. లేని పోని ఇవి మనకొద్దు
7. కొందరి మాటలు నమ్మలేం
9. మేష్టారి ఇది అంటేనే కొందరికి భయం,

---

☞ కూడదు! ఈచదరం పోస్టుకార్డుకి అంటించి పంపకూడదు. ఆలాగ కార్డుకి అంటించి పంపుతే తప్పు. అంచేత మీరు మామూలుగా కవరులో పంపండి.

## బాలపోటీ పరీక్ష

ఈ పోటీ ఫలితాలు సంక్రాంతి సంచికలో ప్రచురిస్తాము.

—పోటీలన్నయ్య.

---

## గజపతినగరం గమ్మత్తుమాట

ఈ సంచిక 9 వ పేజీలోని గజపతినగరం గమ్మత్తుమాట ఏమిటంటే:

"వెంకప్ప పావురమును చంప తలపెట్టెను"

---

## మాటలు నేర్చుకో (పేజీ 24)

1. పిలుపు; 2. తలుపు; 3. గొలుసు; 4. పులుపు; 5. నలుసు; 6. జలుబు; 7. కలువ; 8. పులుగు; 9. కలుగు; 10. మలుపు; 11. నలువ; 12. కులుకు; 13. తొలుత; 14. విలువ; 15. కొలువు; 16. వలువ; 17. ఖలుడు; 18. ఎలుక.

---

## కృష్ణలీల (పేజీ 25)

ముఖము; జలజ; నయన; ముత్యము; తర్వాత; మిసిమి; నటన; కలక; వలువ; ముదము; సరస; మహిమ; కన్యక; విరివి.


---

## చెప్పండి? (పేజీ 45)

ఉడుత; మిడుత

## పొడుపు కథలు (పేజీ 64)

1. కలువ; పుజావా; 2. హంస, కాకి, 3. గొల్లభామ (పట్టచిలుక); 4. తాత; చెప్పులు; 5. విమానము.

# బాల పోటీ పరీక్ష

## డిసెంబరు పోటీ

బాలా !

నువ్వు రంగుల బొమ్మలు వేయగలవా? అక్టోబరు 'బాల'లో 'వదినా-మరదలు' బొమ్మ మేమే ఇచ్చి, ఆ బొమ్మకి రంగులు వేసి పంపమన్నాం. చాలామంది పంపారు.

ఈసారి. ఏదైనా జంతువుల బొమ్మ, మీ ఇష్టంవచ్చినట్లు మీరే సొంతంగా ఆలోచించి పంపండి. మీ బొమ్మలో మీ ఇష్టం వచ్చిన జంతువులు వుండొచ్చును. రంగులు బాగుండాలి; తమాషాగా వుండాలి.

## "జంతువుల తమాషా బొమ్మ"

మీ బొమ్మలో ఒకే జంతువుగాని, రెండుమూడు జంతువులుగాని వుండొచ్చు. ఎవరి బొమ్మయితే బాగుండి తమాషాగావుంటుందో వారికి బహుమానాలు పంపుతాము. బొమ్మ మీరే సొంతంగా రాసినట్లు ఉత్తరం అందులో పంపాలి.

గెలిచినవారికి

మొదటి బహుమానం రూ|| 10
రెండవ బహుమానం రూ|| 6
మూడవ బహుమానం రూ|| 4
పంపబడును.

మీ రచనతో

నాలుగణాలు పంపండి

నాలుగణాలు మనియార్డరుగాని పోస్టు బిళ్లలుగాని పంపండి.

♦ ఈ పోటీలో 15 ఏళ్లకు లోపువారే చేరాలి ♦

కవరుమీద "బాల పోటీ" అని పెద్ద అక్షరాలతో రాయాలి.

మీ బొమ్మలు మాకు డిసెంబరు 25-వ తేది లోపుగా చేరాలి.

ఈ పోటీలో 'బాల' ఎడిటర్ గారి అభిప్రాయమే ఖాయము.

"బాల పోటీ పరీక్ష"

c/o "బాల" 1, లజ్ కార్నర్, మదరాసు 4.




# రేడియో చిట్టిపాపల ప్రోగ్రాం

ప్రతి శనివారము పొద్దున్న 8-30 నుంచి 9 వరకు

[211 మీటర్లు, 41 మీటర్లమీదా వినొచ్చు]

---

## డి సెం బ రు

### 6-వ తేదీ శనివారం

రారండోయ్ పిల్లల్లార (పాట); నా బొమ్మ-(పాట); తోటమాలి-(నాటిక); "గొల్లభామ-గాలిమేడ"-(పాటకథ); చిక్కు ప్రశ్న; చిరంజీవులకి అక్కయ్య దీవెనలు; ఏదీ ఓపాట ?

### 13-వ తేదీ శనివారం

రారండోయి పిల్లల్లార (పాట) "తిందాం తిందాం" (పాట); గొలుసు మాటలు; అనగా అనగా-(కథ); చిక్కు ప్రశ్న; చిరంజీవులకి అక్కయ్య దీవెనను; యేదీ ఒకపాట ?

### 2-వ తేదీ శనివారం

పిల్లల్లార రారండోయి (పాట); బూచివాడ (పాట); హూత్ కాకీ-(చిన్ని నాటిక); మీ పాటలు కథలు; అనగ అనగ-(కద); చిరంజీవులకు అక్కయ్య దీవెనలు; ఏదీ ఒకపాట ?

### 27-వ తేదీ శనివారం

రారండోయి పిల్లల్లార (పాట); చలి చీమ-(పాట); అల్లరిగోపు-(నాటిక); అనగా అనగా-(కథ); చిరంజీవులకి అక్కయ్య దీవెనలు; ఏదీ ఒకపాట.





# రేడియో పిల్లల ఆటవిడుపు ప్రోగ్రాం

[211 మీటర్లు, 31.36 మీటర్లమీదా వినవచ్చు]

[ప్రతి ఆదివారం మధ్యాహ్నం 2.15 నుంచి 3 వరకు]

---

## డిసెంబరు

### 7-వ తేదీ ఆదివారం

రారె చిన్నిపిల్లలార; ఉత్తరాల సంచి; రాణాప్రతాప్-(నాటిక); పుట్టిన రోజులు; "కీచురాయి-గొల్లభామ" (పాటకధ); మీ పాటలు, కధలు అవీని; పోదామా.

### 14-వ తేదీ ఆదివారం

రారె చిన్నిపిల్లలార; ఉత్తరాల సంచి; "జీన్ వల్జీన్"-(నాటకము); పుట్టినరోజులు; తేనెటీగల రాజ్యము-(పాటకధ); చిక్కుప్రశ్న - జవాబులు పోదామా.

### 21-వ తేదీ ఆదివారం

రారె చిన్నిపిల్లలార; ఉత్తరాలసంచి సముద్రపు రాకుమార్తె-(నాటకము); పుట్టినరోజులు; ఇద్దరు స్నేహితులు-ఎలుగుబండి-(పాటకధ) మీ పాటలు కథలూ అవీని; పోదామా.

### 28-వ తేదీ ఆదివారం

రారె చిన్నిపిల్లలార; ఉత్తరాల సంచి; రేడియో కనిపెట్టడము-(నాటిక); పుట్టినరోజు; సెలవుల్లో ఏమేమి చేద్దాము? (పాటల నాటకము)-చిక్కుప్రశ్న జవాబులు; పోదామా.






# క్షయ రోగము

'గత మార్చి 1947 లో, నా స్నేహితుడొకడు, ఆకలి మాంద్యము, దగ్గు, సాయంకాలము జ్వరము మొదలగు క్షయవ్యాధి సూచనలతో బాధపడెను. అనేక విదేశమందులతో చికిత్సబొందినను లాభములేనందున, నేను వానికి శ్రీ రాజకన్నప్పన్ గారి పరిచయముచేసితిని. వారు రోగిని పరీక్షించి, భస్మములను కొన్నిటినిచ్చెను. 10 దినములలో గుణము కనబడి, రోగికి జ్వరము, దగ్గు, తగ్గి, ఆకలి ఎక్కువైనది. చికిత్స పూర్తికాగానే సంపూర్ణారోగ్యము పొందెను. శ్రీ రాజకన్నప్పన్ గారి చికిత్సలో నాకు సంపూర్ణనమ్మకముగలదు. వారికి జయమగుగాక.'

మదరాసు 4-7-1947 Sd. పి. కన్నయ్యనాయుడు.

ఉదయం 8 గం|| నుంచి 10 గం|| వరకు డాక్టరుగారిని చూడవచ్చును.

20 రోజులు (ఒకచికిత్స) మందు రూ|| 20

## డాక్టరు ఏ. సి. రాజకన్నప్పన్

S/o దేవీపండిట్ ఏ. సి. కన్నప్పముదలియార్.

క్షయరోగ వైద్యశాల } 3-ఎ, మొదవాక్కం టాంక్ రోడ్డు, కీల్పాక్ పోస్టు, మదరాస్. (కెల్లీస్ బస్సుస్టాండుదగ్గర)

Edited and Published by N. Raghava Rao, 20, Sundareswar St., Mylapore, Madras 4. Printed by Dr. S. Seshagiri Rao at the Lodhra Press, Kesari Kuteeram Ltd., 15, Westcott Road, Royapettah, Madras-14.

“బాల”తో బాలలు

నేనూ – నా పిల్లిపిల్ల




చి|| కిశోర్ (బళ్లారి.)



చి|| బి. సీతాగున్నేశ్వరి - త్యాగయ్య (ఏలూరు)

★



“వింధ్యరాణి”లో ఇది చూడండి.

# బాల సంక్రాంతి సంచిక

వస్తోంది ! జనవరిలో వస్తోంది !!

ముచ్చటైన ముద్దుల "బాల"
మూడో సంక్రాంతి ముగ్గుల "బాల"

కొత్తకొత్త కథలు, హాస్యం
బొమ్మలు, నాటికలు, తమాషాలు
ఆటలు, పాటలు, విచిత్రముగ్గులు
వినోదాలు, విజ్ఞాన విషయాలు,
ఇంక ఎన్నో ఎన్నో ఉంటాయి.

సుమారు 150 పేజీల
బొమ్మల "బాల"

ప్రతి ఇంట్లో బాల బాలికలు చదవాలి

**వెల 1 రూ॥ మాత్రమే**

చందాదారులకు ఉచితము

రిజిష్టర్డుపోస్టుకి 3 అణాలు ప్రత్యేకం.

**ఏజంటుకు తెలియజేయండి.**

మేనేజరు, "బాల", 1, లజ్ కార్నర్, మైలాపూరు, మదరాసు 4.